
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 18, జనవరి 2024 16 పేజీలు


# పారదర్శకంగా అర్హుల ఎంపిక

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



2లో...




2 లో..

# టెట్ పరీక్షపై.. టెన్షన్

- పరీక్ష వద్దంటున్న ఉపాధ్యాయ సంఘాలు
- అంతర్గత పరీక్షలకు మొగ్గు
- టెట్ నిర్వహిస్తే ఉద్యమిస్తాం
- విద్యాశాఖకు సవాలుగా మారిన సమస్య

**ప్రభాతవార్త, సూర్యాపేట**

ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నిర్వహణపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వైపు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మరో వైపు ఉపాధ్యాయులు టెట్ పరీక్ష నిర్వహణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2012 తరువాత నియమితులైన ఉపాధ్యాయుల్లో టెట్ పరీక్ష అంటేనే టెన్షన్ మొదలైంది. ఇప్పటికే పదోన్నతులు రాక ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. టెట్ పరీక్ష పాసైతేనే పదోన్నతులకు అవకాశం కలుగుతుందని ఎన్‌సిటిఇ పేర్కొనడంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన మొదలైంది. ఈ సమస్య కొలిక్కి వస్తేనే పదోన్నతులు, మెగా డిఎస్సీ నిర్వహణకు అవకాశం ఉంటుంది. ఒకదానికొకటి అనుసంధానంగా ఉండడంతో సమస్య తీరేదెప్పుడో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఎన్నడు జారీ అవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. విద్యాశాఖ అధికారులకు సమస్య సవాలుగా మారింది. విద్యాశాఖ పరంగా ఏ ప్రక్రియను మొదలుపెట్టినా ముందుకెళ్లని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వాలు సమస్యను సమస్యగానే ఉంచడంతో ప్రస్తుతం పరిష్కారానికి తెరపైకి తెచ్చినప్పటికీ అనేక కోణాల్లో ఆలోచించి అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాల నాయకులు టెట్ పరీక్ష నిర్వహణ ససేమిరా అంటున్నారు. అర్హత పరీక్ష నిర్వహిస్తే ఉద్యమిస్తామంటున్నారు.



2 లో..

**చండూరు, 17జనవరి, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి నెలన్నర రోజులవుతోంది. ఇప్పటి వరకు రెండు పథకాలను అమలు చేస్తున్నారు.ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యంతోపాటు రాజీవ్ ఆరోగ్య రక్ష పథకం కింద రూ.10లక్షల భీమా కల్పిస్తున్నారు. మిగిలిన పథకాల అమలుపై ఫోకస్ పెట్టిన రేవంత్‌రెడ్డి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించింది.

# ఉచిత కరెంట్ పథకానికి.. కొత్త రూల్

## ఇలా చేస్తేనే ఫ్రీ

ఆరు గ్యారెంటీలకు ఒకే ఫారాన్ని తీసుకొచ్చి ప్రతి గ్రామంలో ప్రజా పాలన ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరి నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ధరఖాస్తులను డిజిలైజ్ చేసిన తరువాత క్షేత్రస్థాయిలో అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు తీసుకుంటారు. లబ్దిదారులను ఎంపిక చేసిన తరువాత మహిళలకు రూ.2500, 500లకే గ్యాస్, ఉచిత కరెంటు వంటి పథకాలను అమలు చేస్తారు.ఇందులో ఉచిత పథకానికి సంబందించి కీలక వివరాలు బయటికి వచ్చాయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 200యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టారు. ఈ నేపథ్యంలో త్వరలోనే

# వేపలసింగారం పంచాయతీ రికార్డులు సీజ్

- పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు
- విచారణకు వచ్చిన డీఎల్‌పిఓ





2లో...



2లో...

# ఫారెస్టు అధికారులపై చర్యలు తీసుకోవాలి

**గువ్వలగుట్ట రైతులు**

**చందంపేట, 17జనవరి, ప్రభాతవార్త:** చందంపేట మండలం గువ్వలగుట్ట ప్రాంతంలో వ్యవసాయ పొలాలు సేధ్యం చేసుకుంటూ గువ్వలగుట్ట రైతులు జీవిస్తూ



2లో...

# నిరుపేదలకు అండగా సిఎం సహాయనిధి

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

# టెట్ పరీక్షపై టెన్షన్

### (మొదటి పేజీ తరువాయి..)

విద్యాహక్కు చట్టం, కోర్టు ఆదేశాలతో తప్పనిసరిగా టెట్ నిర్వహించాల్సి వస్తుంది. ఈ క్రమంలో 2012 తరువాత నియామకైన ఉపాధ్యాయులు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అవసరమైతే ఉద్యమాలను చేపట్టేందుకైనా వెనుకాడే సమస్య లేదంటున్నారు. అంతర్గత పరీక్షలు నిర్వహించాలే తప్ప కొత్త వారితో కలిసి టెట్ పరీక్ష రాయాలనడం ఎంత మేరకు సమంజసమంటున్నారు. సర్వీస్‌లో ఉన్న వారికి అర్హత పరీక్ష తప్పనిసరి చేయడం అన్యాయమంటున్నారు. దీంతో అధికారులు అయోమయంలో పడ్డారు. ఉపాధ్యాయ సంఘాల నుండి వ్యతిరేకత వస్తుండడంతో అధికారులు దృష్టిసారించారు. టెట్ తప్పనిసరి అనుకుంటే కొత్త వారితో కాకుండా సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు అంతర్గత పరీక్షలు నిర్వహించాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు 2012 తరువాత నియామకమైన ఉపాధ్యాయులు అంటున్నారు. కోర్టుకు వెళ్లేందుకు కూడా సిద్ధమవడంతో విద్యాశాఖ సమస్యపై కసరత్తు చేస్తుంది. టెట్ అర్హత సాధిస్తేనే సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చేందుకు సాధ్యపడుతుందని ఈ మేరకు కేంద్రం నిబంధన విధించిన సంగతి తెలిసిందే. ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీల వివరాలు సైతం పదోన్నతులతో ముడిపడి ఉంది. ఈ క్రమంలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల అవుతుందా అనే సందేహం వ్యక్తమవుతుంది. ప్రభుత్వం మాత్ర ం మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించడంతో నిరుద్యోగులు సంతోషంగా ఉన్నారు. కానీ కొర్రీలు ఉండడంతో నిర్దేశించిన సమయంలో నోటిఫికేషన్ వస్తుందా అనేది సందేహంగానే ఉంది. కేంద్ర ప్రభుత్వం 2010లో విద్యా హక్కు చట్టాన్ని తీసుకువచ్చింది. సదరు చట్టం ప్రకారం టెట్ ఉత్తీర్ణులైన వారే ఉపాధ్యాయులుగా పనిచేయాల్సి ఉంటుంది. అంతే కాకుండా పదోన్నతి పొందే వీలుంటుంది. ఈ క్రమంలో నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ 2012లో ఉత్తర్వులు జారీ చేసింది. అంతకు ముందు టెట్‌తో పని లేకుండానే ఉపాధ్యాయుల నియామకం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగింది. టెట్ తప్పనిసరి నుండి మినహాయించారు. 2022 వరకు అదే పద్ధతి కొనసాగుతూ వచ్చింది. ప్రస్తుతం పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించగానే టెట్ పరీక్ష తిరిగి తెరపైకి వచ్చింది. పరీక్ష నిర్వహించడం విద్యాశాఖకు తప్పనిసరి అయింది. ప్రభుత్వ పాఠశాలల్లో వేల సంఖ్యలో ఉపాధ్యాయులు ఉన్నారు. సమస్యను విద్యాశాఖ అధికారులకు విన్నవించారు. పదోన్నతులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు విద్యాశాఖకు విన్నవించినప్పటికీ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ వ్యతిరేకించింది. దీంతో తిరిగి సమస్య మొదటికొచ్చింది. టెట్ తప్పనిసరిగా రాయాలంటే సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు సవాలుగా మారింది. అన్ని సబ్జెక్టులపై అవగాహన ఉంటే తప్ప టెట్ పరీక్షలో ఉత్తీర్ణులు కావడం కష్టం. ప్రస్తుతం ఉపాధ్యాయ అర్హత పరీక్షకు ఎక్కువ శాతం మంది యువకులు సిద్ధమవుతున్నారు. వారితో సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులు పోటీ పడడం కష్టసాధ్యం. అర్హత మార్కులు కూడా ఎక్కువగా ఉండడంతో మరింత ఇబ్బందిగా మారింది. డిపార్టుమెంటల్ పరీక్షల మాదిరిగా అంతర్గత పరీక్షలు నిర్వహించి న్యాయం చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ఏమి చేయనున్నారో వేచి చూడాల్సిందే. టెట్ ను కొలమానంగా భావించడం సరైంది కాదంటున్నారు. ఏది ఏమైనప్పటికీ టెట్ నిర్వహణ సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెన్షన్‌ను కలిగిస్తుంది.

**టెట్ తప్పనిసరి అంటే ఉద్యమిస్తాం: సిహెచ్. భిక్షం, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు**

సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి అంటే ఉద్యమిస్తాం. ఏళ్ల తరబడి భోదించే ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేయడం సహేతుకం కాదు. ఎన్‌సిఇఆర్‌టి నిబంధనలు తప్పనిసరి అయితే టెట్‌పై ప్రభుత్వం ఆలస్యం చేసింది. శాఖాపరమైన టెట్ నిర్వహిస్తే ఇప్పటికే ఉపాధ్యాయులు అర్హత సాధించే వారు. దీంతో పదోన్నతులు నిలిచిపోయాయి. ఈసారికి టెట్ లేకుండా పదోన్నతులు కల్పించాలి. లేని పక్షంలో ఉద్యమిస్తాం. డిపార్టుమెంటల్ టెస్ట్‌లా అ ంతర్గత పరీక్షలు నిర్వహిస్తే బాగుంటుంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే సమస్య ఏర్పడింది.

# నిరుపేదలకు అండగా సిఎం సహాయనిధి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, జనవరి 17,ప్రభాతవార్త:**

ఆపదలో ఉన్న నిరుపేదలకు సిఎం సహాయనిధి అండగా నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేమలు వీరేశం అన్నారు.చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మంత్రి సుమలత గత కొంత కాలంగా మెదడకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నది. చికిత్స ఆర్థిక స్థోమత లేకపోవడంతో సమస్యను ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ఎమ్మెల్యే శస్త్ర చికిత్స కోసంసిఎం సహాయ నిధినుండి రూ.3లక్షల విలువైన ఎల్‌ఒసిని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్‌ఒసి పత్రాన్ని బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనర్సింహ్మా, ఉప సర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం నాయకులు జడల చిన్నమల్లయ్య, సాగర్ల నాగరాజు, ఏర్పుల వెంకన్న, తెల్సూరి సైదులు, ఏర్పుల కృష్ణ, ఆవుల శ్రీను పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో మెగా డిఎస్సీ నిర్వహిస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త:**

ఫిబ్రవరి నెలలో మెగా డిఎస్సని నిర్వహిస్తామని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమా ఫొటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లగొండలో మున్సిపల్ రోడ్ల నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం ఆర్డీవో కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి నిరుపేదల సొంతింటికి కలను నిజంచేస్తామని మంత్ర కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఫిబ్రవరిలో మెగా డిఎస్సీ నిర్వహిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.ఫిబ్రవరి మెగా డిఎస్సీ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. యుపిఎస్‌సి తరహాలో గ్రూప్స్ పరీక్షలని నిర్వహిస్తామని నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తామన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిసంక్షేమ పథకాల కోసం ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండా నేరుగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంక్షేమ పథకాల కోసం ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధికారులకు అందిస్తామని ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో కలిసిశివాజీ నగర్ సెంటర్ నుంచి పానగల్ రోడ్డు వరకు 90లక్షల రూపాయల ఎన్‌సిపిపి నిధులతో నిర్మిస్తున్న సిసిరోడ్డుపనులకు ఎన్జీ కళాశాలనుంచి రామగిరి వరకు కోటి 30లక్షలరూపాయలతో నిధులతో విస్తరిస్తున్న బిటిరోడ్డు పనులకు ఆయనశంకుస్థాపన చేశారు.పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయలమార్కెట్ సెంటర్‌ని పరిశీలించిన మంత్రి చెపటాల్సిన మార్పుల గురించి కలెక్టర్‌కి పలు సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో నల్లగొండ నలువైపులా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, బిసి,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తామని హామీ ఇచ్చారు.పాతప్రభుత్వ ఎమ్మెల్యేల చుట్టూ తిరిగినట్టు కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరగాల్సిన అవసరంలేకుండా నేరుగా లబ్దిఆరులకు సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ఇప్పటికే రూ.10లక్షల రూపాయలకి పెంచామని మిగతా గ్యారెంటీలను వంద శాతం అమలుచేస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ఆర్డీవోరవి, మున్సి పల్ ఇంచార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు,జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు సర్పంచులు పాల్గొన్నారు.

## ఫారెస్టు అధికారులపై చర్యలు తీసుకోవాలి

### (మొదటి పేజీ తరువాయి..)

గత 70 సంవత్సరాలనుండి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఫారెస్టు పట్టాలు పొంది ఉన్నారు. కొందరు రెవెన్యూ లాండ్స్ పట్టాలు కూడా పొంది ఉన్నారు. ఇదిలా ఉండగా, ఆ ప్రాంతంలో గిరిజన కుటుంబాలను ఫారెస్టు అధికారులు అడ్డుకోవడం జరుగుతోంది.వేసుకున్న పంట పొలాలు చేతికి రాక ,నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయి. ఈ ప్రాంతాలలో పట్టా కలిగిన భూములలో బోరు వేసుకోవాలంటే ఫారెస్టు బీట్ ఆఫీసర్ డబ్బులు వేస్తేనే బోరు వేసుకోవాలని చెబుతున్నట్లు వారు వాపోయారు. ఈ ప్రాంత రైతులు జీవనాధారం వ్యవసాయ పొలాలు అని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.పై అధికారులకు అనేమార్లు మొరపెట్టుకున్నా మీ ప్రాంతానికి వచ్చి చూస్తామని చెప్పుతున్నారు కానీ నేటికీ పై అధికారులు రాకపోవడంతో ఫలితం లేకుండా పోతుందని వారు తెలిపారు. ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# బాధ్యతలు చేపట్టిన పిఎసిఎస్ చైర్మన్, పాలకవర్గం

**నడిగూడెం, జనవరి 17 ప్రభాతవార్త**

మండలంలోని తెల్లబెల్లి ప్రాధమిక సహకార పరపతి సంఘం చైర్మన్, పాలకవర్గం బుధవారం తిరిగి భాధ్యతలు చేపట్టింది. 2022, మార్చిలో జనరల్ బాడీ సమావేశాలు సక్రమంగా నిర్వహించనందుకు పాలకవర్గాన్ని రద్దు చేస్తూ జిల్లా సహకార అధికారి శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. నాటి నుండి ప్రత్యేక అధికారిని నియమించి నిర్వహణ కార్యక్రమాలు కొనసాగించారు. ప్రత్యేక అధికారిగా ఇందిర భాద్యతలు నిర్వహించిన సంగతి తెలిసిందే. పాలకవర్గాన్ని రద్దు చేసిన నేపథ్యంలో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. డీసీవో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ హైకోర్టు ఆర్డర్ ఇవ్వడంతో అందుకు అనుగుణంగా తిరిగి పాలకవర్గం భాద్యతలు చేపట్టింది. చైర్మన్‌గా బుర్రా వెంకటేశ్వర్లుతో పాటు 11 మంది డైరెక్టర్లు భాద్యతలు చేపట్టారు. పాలకవర్గానికి ప్రత్యేక అధికారి ఇందిర భాద్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా అర్హుల ఎంపిక

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త:**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం అందజేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం నల్లగొండ ఆర్డీవో కార్యాల యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం అందజేసే కార్యక్రమానికి రాబోయే రాష్ట్ర కెబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకుంటామని ఆయన ప్రకటించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ సూచన మేరకు నల్లగొండ జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేసి యువతను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది, వారికి ప్రయోజనం జరిగేలా చేస్తామన్నారు. త్వరలోనే టీచర్స్ రిక్రూట్మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా యూపిఎస్‌సి తరహాలో టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేసి గ్రూప్ 2 ఎగ్జామ్‌ను నిర్వహిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించాక కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రితో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రజలు తమ సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా పరిపాలన యంత్రాంగంతో చర్చించి తగు న్యాయం చేస్తామని ఆమె తెలిపారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనినల్లగొండ,కనగల్, తిప్పర్తి మండలాలకు చెందిన 244 మందికి ఒక్కొక్కరికి ఒక లక్ష116 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మొత్తం 2కోట్ల 44లక్షల 28వేల 304 రూపాయలకు సంబంధించిన చెక్కులను మంత్రి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఇందులో బిసి అండ్ ఈబిసి (153), ఎస్సీ (56), మైనార్టీ (66) మంది ఉన్నారు.

## ఉచిత కరెంట్ పథకానికి కొత్త రూల్

### (మొదటి పేజీ తరువాయి..)

అమలుకు సన్నాఆలు జరుగుతున్నాయి.అయితే ఉచిత కరెంటు పథకం వర్తించాలంటే బకాయిలు పెండింగ్‌లో ఉండకూడదని అధికారులు చెబుతున్నారు. వీలైనంత త్వరగా పెండింగ్ బిల్లులను క్లియర్ చేసుకోవాలని చెబుతున్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేస్తానని చెప్పడంతో చాలామంది డిసెంబర్, జనవరి బిల్లులు కట్టలేదు.వారంతా పెండింగ్ బిల్లులు కట్టాల్సిందేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎలాంటి బకాయిలు లేనివారికే ఉచిత కరెంటు వర్తిస్తుందని అంటున్నారు.ఐతే ప్రభుత్వం ఇప్పటికే హామి ఇచ్చినందును డిసెంబర్,జనవరి బిల్లులు మాఫీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. కాగా ఈ పథకానికి సంబందించి ఇప్పటివరకు ప్రభుత్వంనుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు.ప్రజా పాలన ధరఖాస్తులో ఎన్ని యూనిట్లు వాడుతున్నా, మీటర్ కనెక్షన్ నెంబర్ వివరాలు మాత్రమే అడిగారు. గైడ్‌ల్సన్స్ వచ్చిన తరువాతే మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## వేపలసింగారం పంచాయతీ రికార్డులు సీజ్

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 17 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదుపై బుధవారం డివిజన్ పంచాయతీ అధికారి పెరిక శ్రీ రాములు గ్రామపంచాయతీ రికార్డులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎల్‌పివో శ్రీరాములు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో అవినీతి, అక్రమాలు జరిగాయని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చక్కెర వీరారెడ్డి ఈనెల 11న జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావుకు ఫిరా ్యదు చేయడం జరిగిందని, కలెక్టర్‌గారి ఆదేశాల మేరకు వేపలసింగారం పంచాయతీ కార్యాలయానికి వచ్చి అన్నిరకాల పంచాయతీ రికార్డులను సీజ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం గ్రామపంచాయతీపై వచ్చిన ఫిరా ్యదులపై అన్ని పనుల ఎంబి, ఇతర రికార్డ్‌లను, గ్రామపంచాయతీ ఖర్చుచేసిన బిల్లులను పూర్తిస్థాయిలో కమిటి ద్వారా విచారణ జరిపి ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. వేపలసింగారం గ్రామపంచాయతీలో 2019నుంచి రికార్డులు సీజ్ చేసిన తేదీ వరకుఅన్ని రికార్డులు పరిశీలించిన తర్వాత అవినీతి జరిగి నట్లు నిరూపణ అయితే సంబంధిత సర ్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటారని ఈ సందర్భంగా పి.రాములు తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జనవరి 17 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు.ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వ హించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమఅర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులురామాచార్యులు, పద్మనాభాచార్యులు,బదరీనారాయణచార్యులు ఉన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

మర్రిగూడ, జనవరి 17 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఖుదాభక్షుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ సమితి ప్రెసిడెంట్ మద్ది విఠల్‌రెడ్డి ఎసిపి నర్సింగ్ యాదయ్యగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దం నర్సింహాగౌడ్‌ల చేతుల మీదుగా బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజు ఆంజనేయులు, కొట్టం శ్రీనివాస్ యాదవ్, ఊరిపక్క జంగయ్య, కొట్ల మధు, కొర్ర శ్రీను, పున్నం యాదయ్య, మాదగోని రవి, బట్టు రవి, సాతరి రవీందర్, బుర్కలి రాములు, ఐతగోని మల్లేష్, ఆంబోతు భోజ్యా తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కెజిల బియ్యం అందజేత

మర్రిగూడ, జనవరి 17 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఖుదాభక్షుపల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం మృతి చెందిన సిరగోని మారయ్య కుటుంబాన్ని బుధవారం సిపిఐ గ్రామశాఖ నాయకులు, యూత్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, పార్టీ నాయకులు పరామర్శించారు. వారి కుటుంబానికి 50 కెజిల బియ్యాన్ని అందజేశారు. మారయ్య కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్, సిపిఐ నాయకులు రాపోలు ముత్తయ్య, పొట్ట అశోక్, గోగు శేఖర్, సిరపంగి శ్రీను, పొట్ట గిరి, రాజు, మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## మర్యాద పురుషోత్తముడు రాముడు

నార్కట్‌పల్లి, జనవరి 17 ప్రభాతవార్త



సమస్త మానవాళికి ఆదర్శ పురుషుడు మర్యాద పురుషోత్తమ రాముడు అంటూ నినాదాలు చేస్తూ శ్రీ రామకరసేవక్, విహెచ్‌పి, రామజన్మభూమి ట్రస్ట్ సభ్యులు బుధవారం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అయోధ్య నుండి వచ్చిన పరమపావన అఓఇంతలను ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం స్థానిక శ్రీ వారి.ఆల వేణు గోపాలస్వామి దేవాలయంలో ప్రత్యే పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాలతో, బాజాలతో ఊరంతా ఐశ్రీరామ్ అంటూ పట్టణ ప్రజలు ముఖ్యంఅ యువత భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి అక్షింతలను, ఆలయ నమూనా చిత్రాన్ని, ఆహ్వానపత్రికలను పంపిణీ చేశారు.ప్రతి ఒక్కరూ ఈ నెల 22న రామలల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సమయంలో అయోధ్కఉ వెళ్ళలేని వారు తమ ఇంటివద్ద దీపారాధన చేసి అక్షింతలను శిరస్సుపై చల్లుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పార్టీలు, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని "జై శ్రీరామ్"అంటూ జయజయ ధ్వానాలు చేశారు.రాముని చిత్రపటాలను ముద్రించిన జెండాలతో ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

## ఎయిర్‌టెల్ స్టోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కొండమల్లేపల్లి 17 ప్రభాతవార్త



పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో బుధవారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఎయిర్‌టెల్ స్టోర్‌ను ప్రారంభించారు. ఎయిర్‌టెల్ సోర్ నిర్వాహకులు పవన్ నరందాస్, రవి నరందాస్, జగన్ నరందాస్‌లు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎయిర్‌టెల్ టెలికం జిపిఎస్ ట్రాకర్స్‌లను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదగాలని సమాజంలో అన్ని రంగాలలో రాణించాలన్నారు. భారతి ఎయిర్‌టెల్ లిమిటెడ్ అనేది భారత టెలికాం రంగంలోని ఒక ప్రధాన ప్రైవేట్ నెట్‌వర్క్ అని వారి సేవలు భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కొండమల్లేపల్లి మండల ప్రజలు నూతనంగా ప్రారంభించిన ఎయిర్‌టెల్ స్టోర్‌లో ఎయిర్‌టెల్ సర్వీస్‌తో పాటు కొత్త సిమ్ ఎం.ఎస్.పి, సిమ్ రెప్లేస్‌మెంట్ ఈ సిమ్ సర్వీసులు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలని సరళమైన ధరలకే ఎయిర్‌టెల్ సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఎయిర్‌టెల్ స్టోర్ నిర్వాహకులు ఎమ్మెల్యే బాలునాయక్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులను శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఫౌండర్ అండ్ ఛైర్మెన్ వీటి రాయల్ గ్రూప్ హైదరాబాద్, ముద్ద కళ్యాణ్ కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి దేవా లయం డైరెక్టర్, స్థానిక ఎంపిపి దూది పాల రేఖ శ్రీధర్ెండ్డి, పిఏసిఎస్ ఛైర్మెన్లు దూదిపాల వేణుధర్‌రెడ్డి, జాలె నరసింహారెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ ఆలంపల్లి నరసింహ, దేవరకొండ ఎంపిపి జాన్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు సిరాజ్‌ఖాన్, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గందం సురేష్, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ దేవేందర్ నాయక్, నాయకులు వేమన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలలో ఎంపికైన ముదిగొండ ముఖేష్‌ను అభినందించిన ఎంపిపి

కొండమల్లేపల్లి 17 ప్రభాతవార్త

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మన కార్యాలయం మన అందరి కార్యాలయంలో బుధవారం నాడు మండల కేంద్రంలోని కోల్‌ముంతలపహాడ్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన జాతీయస్థాయిలో బాక్సింగ్ పోటీలకు ఎన్నికైన ముదిగొండ ముఖేష్‌ను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా రాణించాలని ప్రతిభకు పేదరికం అడ్డు రాకూడదని అన్నారు. ముదిగొండ ముఖేష్ తండ్రి యాదయ్య అనే విద్యార్థి నల్గొండ జిల్లాలో ఎన్జీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతూ క్రీడలపై పట్టు సాధించి 2023 సిఎం కప్ స్టేట్ లెవెల్ బాక్సింగ్‌లో సిల్వర్ మెడల్స్ సాధించి 2023 డిసెంబర్ పంజాబ్‌లోని చండీగర్‌లో జరిగిన సౌత్ వెస్ట్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ 2023-24 పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి ఆల్ ఇండియా యూని వర్సిటీ బాక్సింగ్ జాతీయ స్థాయిలో పోటీలకు అర్హత సాధించి



నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి జగన్ నాయక్, ఉప సర్పంచ్‌లు మంగ్యానాయక్, ఏకుల సురేష్, ఖదీర్, సేవానాయక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వార్తా పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపిపి

కొండమల్లేపల్లి 17 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బుధవారం మన కార్యాలయం మన అందరి కార్యాలయంలో కొండమల్లేపల్లి మండల వార్తా పత్రిక జర్నలిస్టు నంద్యాల వెంకటేశ్వర్లులతో కలిసి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి వార్త తెలుగు దినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధి పత్రికలని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని అన్నారు. సమాజంలో ప్రజలు ఎదుర్కోంటున్న సమస్య లను వెలికి తీసి రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి రాజు రాణి, జగన్‌నాయక్, ఉప సర్పంచ్‌లు మంగ్యానాయక్, ఏకుల సురేష్, రమేష్ నాయక్, శ్రీధర్‌రెడ్డి, మహేందర్, కార్తీక్, ఖదీర్, సేవానాయక్, నాగేంద్ర పాల్గొన్నారు.

## ముగిసిన యరుగండ్లపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్

మర్రిగూడ, జనవరి 17 ప్రభాతవార్త



సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని యరుగండ్లపల్లి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వల్లంల సంతోష్ యదవ్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న యరుగండ్లపలి క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో రెడ్డగోని గణేష్ టీం సభ్యులు మొదటి బహుమతి రూ. 15 వేల నగదుతో పాటు ట్రోఫీని అందుకున్నారు. ద్వితీయ బహుమతి రూ. 7500 నగదుతో పాటు ట్రోఫీని చామకూర ముత్తు టీం సభ్యులు గెల్చుకున్నారు. బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న వల్లంల సంతోష్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావాన్ని ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడాకారులు క్రీడలో నైపుణ్యం ప్రదర్శించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధనకు క్రీడాకారులు నిరంతరం కృషి చేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్స హించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటానన్నారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా గణేష్ ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అర్చకులను ఘనంగా సన్మానించిన వేమూరి సత్యనారాయణ



**మునగాల, జనవరి 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ధనుర్మాసంలో జరిగే శ్రీ కోదండరామచంద్రస్వామి దేవాలయంలో కొలువైయున్న శ్రీ గోదా రంగనాయకుల స్వామి వారి కళ్యాణం అనంతరం పురవీధుల్లో శ్రీ గోదా రంగ నాయకుల స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. చిలుకూరు మండలంలోని ఆర్లగూడెం గ్రామానికి చెందిన మహిళలు కోలాటాలు, నృత్యాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాముల వారి కళ్యాణాన్ని జరిపించిన యాగ్రికులు శ్రీమాన్ ముడుంబై శ్రీకాంతాచార్యులు, కోసూరి శ్రీ సాయి బద్రినాథ్ అర్చక స్వాములను గ్రామానికి చెందిన శ్రీ కోదండరామస్వామి సేవా సమితి, సాంస్కృతిక సామాజిక సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాసంలో శ్రీ గోదాదేవి రంగనాయకుల స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఎంతో నిష్టతో ఘనంగా భక్తిశ్రద్దలతో జరిపించారన్నారు. వివిధ గ్రామాలకు చెందిన 75 మంది జంటలు పీటల మీద కూర్చుని స్వామి వారి కళ్యాణం జరిపించడం శుభపరిణామమన్నారు. అదే విధంగా దేవాలయ ప్రధాన అర్చకులు ముడుంబై శేషాచార్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ముడుంబై మురళీకృష్ణచార్యులు, భక్తులు, మహిళా కోలాట బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్న సుధా బ్యాంకు

**కోదాడ రూరల్, జనవరి 17 ప్రభాతవార్త**



ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే సుధాకర్ కోఆపరేటివ్ బ్యాంకు లక్ష్యమని బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్‌లు అన్నారు. బుధవారం స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో శాఖలు కలిగి గత 24 సంవత్సరాలుగా అన్ని బ్యాంకుల కంటే ధీటుగా ఖాతాదారులకు సేవలందిస్తున్నామని తెలిపారు. వ్యాపార, వాణిజ్య రంగాలకే కాకుండా వ్యవసాయ ఉపాధి రంగాలకు, కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామన్నారు. రిజర్వ్ బ్యాంకుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు ఉన్న బ్యాంకు అని తెలిపారు. రాబోయే రోజుల్లో బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బా ్యంకు వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, సభ్యులు ఇరుకుళ్ల చెన్నకేశవరావు, వెంపటి వెంకటరమణ, స్వామి వెంకటేశ్వర్లు, కీతా వెంకటేశ్వర్లు, రావెళ్ల సీతారామయ్య, దేవబత్తిని నాగార్జున, బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుబంధు జమ చేయకుంటే ఆందోళనలు నిర్వహిస్తాం

**కోదాడ రూరల్, జనవరి 17 ప్రభాతవార్త**

వేసవి పంటల సాగు మొదలై నెల రోజులు పూర్తవుతున్నా నేటికీ రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడం రైతాంగం పటల ప్రభుత్వ వివక్షకు నిదర్శనని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. డిసెంబర్ 9వ తేదీనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం జమ చేస్తామని నమ్మబలికిన రేవంత్‌రెడ్డి తాను మాత్రం చెప్పిన సమయాని కంటే ముందే ముఖ్యమంత్రి అయ్యాడని, నెల రోజులు గడిచిపోయినప్పటికీ రైతులకు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని ఆరోపించారు. వానాకాలంలో ప్రకృతి సహకరించక వరి, గిట్టుబాటు ధర లేక మిర్చి, పత్తి పంటలు నష్టపోయి రైతాంగం పీకల్లోతు అప్పుల్లో ఉందని తెలిపారు. ఇప్పటికైనా ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే రైతుబంధు రైతుల ఖాతాల్లో జమ చేయాలని, లేని పక్షంలో జనవరి 22వ తేదీ నుండి తెలుగు రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో రైతులను సమీకరించి తహసీల్దా ్ర్ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# రూ. 5 వేలు ఆర్థిక సహాయం

**నడిగూడెం, జనవరి 17 ప్రభాతవార్త**

మ ండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి ఆకాష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో జిఎంసి విక్టరీ ఫౌండేషన్ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేసింది. ఫౌండేషన్ చైర్మన్ గుండు వెంకట్ గౌడ్ రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. పేదలకు ఆర్థిక సహాయం అందించేందుకు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఫౌండేషన్ ఎంతగానో సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ నందిగామ రామారావు, సభ్యులు సీతా రాములు, రవిప్రతాప్, కోటయ్య, నర్సింహరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బండారు శోభారాణి, నరేష్, డేవిడ్, వీరగోవిందు, గోపి తదితరులు పాల్గొన్నారు.



# మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం

**మునగాల, జనవరి 17 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో గల ఇందిర మానసిక వికలాంగ, అనాథ వృద్ధాశ్రమంలో ఆకుపాముల గ్రామానికి చెందిన సిఐ చెరువుపల్లి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార ్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ, పోలంపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులు, అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి వెంకట్రామయ్య, పోలంపల్లి వెంకటేశ్వర్లు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరిడ్డ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలు

**నడిగూడెం, జనవరి 17 ప్రభాతవార్త :** 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామపంచాయితీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేసేందుకై మండలంలోని గ్రామపంచాయితీలలో ఈ నెల 19, 20న రెండు రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో సయ్యద్ ఇమామ్ తెలిపారు. ఈ నెల 19న బృందావనపురం, చాకిరాల, ఎఖ్లాస్‌ఖాన్‌పేట, కాగిత రామ చంద్రాపురం, నడిగూడెం, సిరిపురం, శ్రీరంగాపురం, వల్లాపురం, వేణు గోపాలపురం గ్రామాల్లో 20న చెన్నకేశవాపురం, కరివిరాల, నారాయణ పురం, రామాపురం, రత్నవరం, తెల్లబెల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు కూడా సమావేశానికి హాజరు కావాలని కోరారు. ఈ సభలు ప్రాధాన్యతను సంతరించుకున్నందున వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.




# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

**మునగాల, జనవరి 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే విజయవాడ నుండి హైద్రాబాద్‌కు వెళ్తున్న రెండు కార్లు అదుపు తప్పి వెనుక నుండి ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయలు కాగా మరో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్య చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. పూర్తి వివరాలు తెలియరావాల్సి ఉంది.

# యాంటీ రేబీస్ టీకాల పంపిణీ

**మునగాల, జనవరి 17 ప్రభాతవార్త**



జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని రేపాల ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో ఉచిత యాంటీ రేబీస్ టీకాల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుక్కలకు ఈ టీకాలు వేశారు. కుక్కల పంపకందారులు కుక్కలకు టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి శ్రావణి కోరారు. టీకాల ప్రాధాన్యతను కుక్కల పెంపకందారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ అబ్దుల్ లతీఫ్, గోపాలమిత్రలు శ్రీనివాస్, పశు వైద్య సిబ ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి అప్రజాస్వామికం

**మఠ్రిగూడ, జనవరి 17 ప్రభాతవార్త**

హైద్రాబాద్ పంజాగుట్టలో జర్నలిస్టు చిలుక ప్రవీణ్ అనే వ ్యక్తిపై గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం అప్రజాస్వామికమని నామాపురం ఎంపిటిసి ఊరిపక్క సరితా నాగేష్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులతో ప్రజాస్వామ్యాన్ని, పత్రికా స్వేచ్ఛను, ప్రజల గొ ంతును నులమడమేనని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# యాంటీ రేబీస్ టీకాల పంపిణీ



**నడిగూడెం, జనవరి 17 ప్రభాతవార్త**

జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో ఉచిత యాంటీ రేబీస్ టీకాల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 30 కుక్కలకు ఈ టీకాలు వేశారు. కుక్కల పంపకందారులు కుక్కలకు టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి అఖిల కోరారు. టీకాల ప్రాధాన్యతను కుక్కల పెంపకందారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ ్బంది పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా వ్యవసాయశాఖ పనితీరు

**-పంటల నమోదుపై నిర్లక్ష్యం..రైతులకు శాపం**
**-ఇంచార్జ్ వ్యవసాయాధికారులతో కొనసాగింపు**

*చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త*

మండలంలో వ్యవసాయశాఖ పనితీరు అధ్వానంగా మారిందని రైతులు ఆరోపణలు కుప్పిస్తున్నారు. గత మూడేండ్లుగా ఇంచార్జ్ వ్యవసాయాధికారితో ఆశాఖ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ అబాసు పాలవుతుందని రైతులు మండిపడుతున్నారు. ప్రతి వ్యవసాయ సీజన్‌లో కిందిస్థాయి అధికారులు పంటలకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకుని పంటల పట్ల రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ఇందుకు భిన్నంగా వ్యవసాయశాఖ అధికారులు నామమాత్రంగా గ్రామాలను సందర్శించినట్లుగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించడం పరిపాటిగా మారిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్తీ మందులను నివారించేందుకు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయాల్సిన అధికారులు నామామాత్రపు దాడులు జరిపి కమీషన్‌లు పుచ్చుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన వ్యవసాయ శాఖ అధికారి అనారోగ్యం భారినపడడంతో టేకుమట్ల వ్యవసాయాధికారికి చిట్యాల వ్యవసాయాధికారి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రెండు మండలాల శాఖ పనితీరు అధ్వాన్నంగా తయారైందని విమర్శలు గుప్పిస్తున్నారు. పంటల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు సక్రమంగా నమోదు చేయకపోవడం వల్ల పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. తమ ఉత్పత్తులను రైతులు విక్రయించ డానికి ఆధార్, బ్యాంకు ఖాతా, విస్తీర్ణం పలు వివరాలను సీసీఐ అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. భూమి ఉన్న రైతులకు సైతం పత్తిపంట వివరాలను అధికారులు సిబ్బంది సక్రమంగా నమోదు చేయకపోవడం వల్ల ఇతర రైతుల భూముల వివరాలను బ్యాంకు ఖాతాలను ఇవ్వాల్సిన దుస్థితి తలెత్తిందని వాపోతున్నారు. బ్యాంకుల్లో జమ అయ్యే డబ్బులు సకాలంలో అందడంలేదని, ఇతర రైతుల అప్పులకోసం అధికారులు అనేక కొర్రీలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి, కొనబోతే కొరవి అనే చందంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, అధ్వాన్నంగా మారిన మండల వ్యవసాయ శాఖ పనితీరును మెరుగుపరుచాలని, రైతుల పంటల వివరాలను సక్రమంగా నమోదు చేసి, రైతులకు తలెత్తే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈవిషయమై మండల వ్యవసాయాశాఖ అధికారిని వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# ఉర్దూ జర్నలిస్టులకు ఆత్మీయ సన్మానం

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులందరు ఎదుర్కొంటున్న సమస్యలను ఐక్యతతో పరిష్కరించుకుందామని వరంగల్ జిల్ల ఐజెయు అధ్యక్షులు శ్రీరామ్ చందర్, కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్ అన్నారు. ఉర్దూ జర్నలిస్టులకు ఐజెయు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. సంఘం బలోపేతానికి సహాయ సహ కరాలు అందజేస్తున్నారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జ ఇల్లా నూతన కమిటీలో విజేతలుగా ఐజెయు జర్నలిస్టులు విజయం సాధిం చడం అభినంద నీయ మన్నారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంలోని అర్బన్ స్పైస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ ఉర్దు వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎండి.సాజిద్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ అక్రమ్, కోశాధికారిగా ఎండి.అమీర్ గెలుపొందారు. వారిని ఐజెయు పక్షాన ఆత్మీ యంగా సన్మా నించారు.



అనంతరం వరంగల్ జిల్లా ఐజెయు అధ్యక్షులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కోశాధికారులు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఈ అభినందన సభలో ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి, మిద్దెల రంగనాథ్, యూనియన్ జిల్లా కోశాధికారి వడిచర్ల శ్రీనివాస్, వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు బాలవారి విజయ్‌రాజ్, ఐజెయు సభ్యులు చిన్నబాబు, జన్ను శ్యామ్, సిద్దోజు నితీష్ పాల్గొన్నారు.

# విలేజ్ ఆర్గానిక్ కిచెన్ హోటల్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

*చిట్యాల రూరల్, జనవరి 17,ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన విలేజ్ ఆర్గానిక్ కిచెన్ హోటల్‌ను రాష్ట్రరోడ్లు, భవనాల,సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బుధవారం నకిరేకల్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మా రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. హోటల్ యాజమాన్యం నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డిచిన్నవెంకట్‌రెడ్డి, సర్పంచి మర్రిజలేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశ్, మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్‌కాటం వెంకటేశం, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినర్సింహ్మా, వివిధ గ్రామాల సర్పంచులు దేశబోయిన మల్లమ్మ, పాపయ్య, జనగాం రవీందర్‌గౌడ్, అంతటి వెంకటేష్ గౌడ్, అద్దెల నర్సిరెడ్డి, ఎంపిటిసిసభ్యులు వడ్డెపల్లి లక్ష్మయ్య, సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు నర్రా మోహన్‌రెడ్డి, అద్దెల లింగారెడ్డి, పిశాటి



మాధవరెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, నీలకంఠం లింగస్వామి, రాసమల్ల జానయ్య, ఏర్పుల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

*చిట్యాల రూరల్, జనవరి 17,ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన బొల్లం లింగయ్య నివాసం ఉంటున్న పూరిగుడిసె ఇటీవల ప్రమాదవ శాత్తు విద్యుదాఘాతంతో పూర్తిగా కాలిపోయింది. బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాద సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ఘటనలో నగదు, బంగారం, వెండి ఆభరణాలు,భూమి పత్రాలు పూర్తిగా దగ్ధమయ్యాయని బాధితులు వివరిస్తూ కన్నీరుమున్నీరయ్యారు. ఈ మేరకు ఆయన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం తరపున కూడా ఆర్థికసాయం అందేలా చూస్తానని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, డిసిసి కార్యదర్శి పోకల దేవదాసు, సీనియర్ నాయకులు కంచర్ల వెంకట్‌రెడ్డి, బాజనర్సింహ, రుద్రారపు శ్రీను, అంతటి గణేష్, బట్టు అయిలేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మన సంస్కృతిని ప్రపంచ దేశాలకు విస్తరింపజేయాలి

**-లయన్ డాక్టర్ దివి అజిత్**

*హసన్ పర్తి ప్రభాతవార్త:*



మన సంస్కృతిని ప్రపంచ దేశాలకు విస్తరింపజేయాలని జిల్లా లీడర్ షిప్ సమన్వయకర్త లయన్ డాక్టర్ దివి అజిత్ అన్నారు. మండల కేంద్రంలోని పాత మార్కెట్ వీధి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి ఆధ్వర్యంలో లయన్ ఎలుకరాజు శ్రీకాంత్ అధ్యక్షతన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ 106 సంవత్సరాలు చరిత్ర గలిగిన సంస్థ అని అన్నారు. గత 17 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. మన పండుగలు, సాంప్రదాయం పిల్లలకు తెలియాలి అంటే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో క్రీడలు నిర్వహించి పేదవారికి నిత్యావసర వస్తువులు అందిస్తామని తెలిపారు. రంగవల్లి ముగ్గుల పోటీలలో పి.హైమవతి మొదటి బహుమతి, ఎన్.రవళి రెండో బహుమతి, టీ.దీపికా మూడవ బహుమతి సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రంగవల్లి పోటీలలో అద్భుతమైన ముగ్గులు వేసిన 40 మందికి జోన్ చైర్మన్ పాపిశెట్టి కిరణ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి కార్యదర్శి ఇనుముల కృపాకర్, తోట సంపత్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక 2024

# క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ ఏసిపి బోనాల కిషన్, ఇన్స్‌పెక్టర్లు**



**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్** పత్రికా ప్రపంచంలో ప్రత్యేక స్థానం సొంతం చేసుకుని నిరంతరం ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం శ్రమిస్తూ వార్తల ప్రచురణలో తనదైన శైలిని అనుసరిస్తున్న ఏకైక పత్రిక వార్త తెలుగు పత్రిక వరంగల్ ఎసిపి బోనాల కిషన్ అన్నారు. వార్త దిన పత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కణ కార్యక్రమం ఏసిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసిపి మాట్లాడుతూ అవినీతిని ప్రతిఘటిస్తూ రాజకీయాలకు అతీతంగా సమాజాన్ని ప్రభావితం చేసే అంశాలన్నీ ప్రజలకు ఎప్పటికపుడు వార్తల రూపంలో అందిస్తున్న ఏకైక పత్రిక వార్త అని అన్నారు. ఈ సందర్భంగా ఏసిపి వార్త పత్రిక యాజమాన్యానికి, ఆర్ఎంజె వెంకటరత్నం, చీఫ్ బ్యూరో వెంకటనర్సయ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్లు ఎన్.వెంకటేశ్వర్లు, ఎల్.పవన్ కుమార్, ఎస్ఐలు ఎస్.విఠల్, నీవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**-మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి..**
**-మిషన్ భగీరథ, ఎండోమెంట్, డిఆర్డీఓ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా..**

*గణపురం, జనవరి 17, ప్రభాతవార్త*



గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని గాంధీనగర్ గ్రామ శివారులోని మిషన్ భగీరథ కార్యాలయంలో మిషన్ భగీరథ, ఎండోమెంట్, డిఆర్డీఓ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మిషన్ భగీరథ ప్లాంటును అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రానున్న వేసవి కాలం, సమ్మక్క-సారక్క జాతర ఉన్నందున మంచినీటి పైప్‌లైన్ లీకేజీ సమస్య లేకుండా చూడాలని, సమస్య ఉన్న చోటా అధికారులు వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీటిని ఇచ్చేవిధంగా చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పంప్‌హౌజ్‌లో పని చేస్తున్న కార్మికులను 8గంటలు పనిచేసే విధంగా కాకుండా 12గంటలు పని చేపిస్తూ వారిని ఇబ్బంది పెడుతున్నారని, అలాంటిది మళ్లీ జరుగకుండా చూడాలని అన్నారు. ఉండవలసిన కార్మికుల కంటే తక్కువ మంది కార్మికులతో కాంట్రాక్ట్ లబ్దిపొందే విధంగా చేస్తున్నారని అలాంటిది మళ్లీ జరుగకుండా చూడాలని అన్నారు. ఉండవలసిని కార్మికుల కంటే తక్కువ మంది కార్మికులతో కాంట్రాక్టర్ లబ్దిపొందే విధంగా చేస్తు న్నారని, అలాంటిది ఉండకుండా వచ్చే 1వ తేదీ నుండి మిగతా వారిని పనిలో ఉంచే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మాణిక్యాల రావు, డిఈలు పరమేశ్వరి, మధు, ఈఈ నిర్మల, ఏఈలు రంజిత్, ప్రశాంత్, గాంధీనగర్ సర్పంచ్ మాదం మమత-సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి

**-ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*మరిపెడ,జనవరి17,ప్రభాతవార్త*



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామ చంద్రు నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలకేంద్రంలో ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు అధ్యక్షతన జరిగిన సమండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందేవిధంగా చూసే బాధ్యత గ్రామ కార్యదర్శులపై ఉందన్నారు. విధుల పట్ల అలసత్వం తగదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు క్షేత్రస్థాయిలో పార్టీలక తీతంగా అందజేయాలన్నారు. ప్రభుత్వ ధవాఖానాలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలన్నారు. అందు బాటులో లేని అధికారులపై శాఖపైరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ తప్పకుండా హాజరు కావాలన్నారు. ప్రజలు సమస్యలపై ఫోన్ చేసినప్పుడు అధికారులకు తప్పకుండా స్పందించాలని అప్పుడే వారికి అధికారులపై, సంక్షేమ పథకాలపై నమ్మకం కలుగుతుందన్నారు. ఉద్యానవనశాఖ చేపడుతున్న సబ్సిడిలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అప్పుడే రైతులకు క్షేత్రస్థాయిలో లబ్ధిచేకూరుతుంద న్నారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, ఎంపిడివో కేలోతు ధన్‌సింగ్, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కే.మహేందర్‌రెడ్డి, మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా అయ్యప్ప మహాపడిపూజ

**మాజీ కార్పొరేటర్ గురుస్వామి యెలుగం శ్రీనివాస్**

*పరకాల, జనవరి 17, ప్రభాతవార్త*





గ్రేటర్ వరంగల్ మహానగరం కొత్తవాడ 23వ డివిజన్‌లోని ప్రసన్నాంజనేస్వామి దేవాలయంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఉత్తరాయణంలో శబరిమలైలో అయ్యప్ప మకర జ్యోతి దర్శనం ఇచ్చే శుభ సమయానికి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో సాయంత్రం 6.30లకు అయ్యప్ప జ్యోతిని వెలిగించి మహాపడి పూజ నిర్వహించారు. మాజీ కార్పొరేటర్, గురుస్వామి యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరి హర పుత్ర అయ్యప్ప పడి దీపాలంకరణ, పూలాభిషేకం, అర్చనలు, శరణుఘోష, భజనలతో పుర వీధులు మారుమోగాయి. అనంతరం భక్తులకు ప్రత్యేక నైవేద్యం అరవణ్ణం, అల్పాహారం వితరణ చేశారు. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం మకర జ్యోతి దర్శనంతో మహా పడిపూజ జరుపుకోవడం అనవాయితీ అయింది. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ భక్త బృందం సేవకుల నేతృత్వంలో నిర్వహించారు. ఈ పూజలో కంభంపాటి కుమారస్వామి, ఎల్పుల అంజన్న, మాధవి, బండి సంజీవ్, యెలుగం వెంకటమల్లు, వీరస్వామి, పి.సాంబయ్య, ఎ.సంపత్, కె.సంపత్, చిన్న శ్రీనివాస్, అయ్యప్ప భక్త మండలి, సాయిబాబా భజన మండలితో పాటు ఆలయ పూజారులు, కిరణ్ శర్మ, మోతుకూరి సారంగపాణి శర్మ, గజ్జెల రాజ్‌కుమార్ శాస్త్రి సంయుక్తంగా నిర్వహించిన పడి పూజల్లో పెద్ద ఎత్తున కన్నెస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# 108ఈయంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్‌లో ఉద్యోగ నియామకాలు

*నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త*



108 ఈయంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ నందు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్(ఈఎంటీ) ఉద్యోగాల కొరకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని కావున ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లను, ఒక జిరాక్స్ సెట్‌ను వెంట తీసుకొని ప్రత్య క్షముగా ఇంటర్వ్యూ హాజరు కాగలరని. విద్యార్హతలు బీ.యస్సీ.లైఫ్‌సైన్స్, బీయస్సీ నర్సింగ్, జీ.యస్.యం, ఏ.యస్. యం, బీయస్సీ, యంఎల్‌టి వయసు 30 సంవత్సరాల లోపు సెలక్ట్ అయిన అభ్యర్థులు తప్పని సరిగా మొదటి మూడు నెలలు హైదరాబాద్‌లో పనిచే యవల్సి ఉంటుందని ఉమ్మడి వరంగల్ జిల్లా 108 సెవల ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ తెలిపారు. ఇంటర్వ్యూ ప్రదేశం హన్మకొండ కలెక్టర్ ఆఫీస్, రూం.నెం.జీ32. ఇంటర్వ్యూ తేది శుక్ర వారం సమయం ఉదయం 9.30 నుండి 2.30 అదనపు సమాచారం కోసం 9121108726 ను సంప్రదించాలన్నారు.

# కేంద్రమంత్రికి ఫెన్సిల్ ఆర్ట్ ఫోటో అందించిన ఆదర్శ విద్యార్థి

**-అభినందించిన కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్**
**-హర్యానాలో ఐఐఎస్ఎఫ్-2023లో పాల్గొన్న ఆదర్శ విద్యార్థి**

*కాటారం, జనవరి 17, ప్రభాతవార్త*



హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్(ఐఐఎస్ఎఫ్)-2023 ప్రారంభోత్సవంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్‌కు బుధవారం కాటారం ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అద్నాన్ పెన్సిల్‌తో మంత్రి చిత్రాన్ని గీసి ఆయనకు అందజేశారు. దీంతో మంత్రముగ్ధులైన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ విద్యార్థి అద్నాన్‌ను, గౌడ్ టీచర్ మడక మధులను ప్రత్యేకంగా అభినందించారు. సైన్స్ టెక్నాలజీ రంగంతో పాటు చిత్రలేఖనంలో రాణించాలని విద్యార్థిని ఆశీర్వదించారు. జనవరి 17నుండి 21వరకు హర్యానాలో జరుగుతున్న ఐఐఎస్ఎఫ్-2023లో ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అద్నాన్, గైడ్ టీచర్ మధు, జిల్లాకు చెందిన మరో నలుగురు విద్యార్థులతో కలిసి పాల్గొంటున్నారు. జిల్లాకు చెందిన విద్యార్థి అద్నాన్ ప్రతిష్టాత్మకమైన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొనడంతో పాటు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు పొందడం పట్ల డిఈఓ రాంకుమార్, జిల్లా సైన్స్ ఆఫీసర్ బర్ల స్వామి, ఎంఈఓ దేవా నాయక్, ఆదర్శ విద్యాసంస్థల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజాదరణ
# పొందుతున్న పత్రిక వార్త

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, జనవరి 17, ప్రభాతవార్త*

సంచలన కథనాలతో తెలుగు రాష్ట్రాల్లో వార్త దినపత్రిక ఎంతో ప్రజాదారణ పొందుతుందని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి హన్మకొండలోని ఆయన నివాసంలో వార్తదినపత్రిక 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ంప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు నిరంతరం కృషి చేయాలని అన్నారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వాటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పనిచేసే జర్నలిస్లుకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజానిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. వార్త దినపత్రిక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలబడిన పత్రిక వార్త దినపత్రిక అన్నారు. ఈ సందర్భంగా వార్త దినపత్రిక యాజమాన్యానికి, విలేకరులకు రేవూరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బ్యూరో సోమిడి అంజన్‌రావు, ఆర్‌సి ఇంచార్జి నేరేళ్ళ పరుశురామ్, పాత్రికేయులు బొమ్మ అశోక్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.



## గాయత్రి బ్యాంక్ ఖాతాదారుని కుటుంబానికి లక్షల రూపాయ చెక్ అందజేత

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడు నేతికుంట అనిల్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కుటుంబానికి గురువారం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బ్యాంక్ మేనేజర్ వంశీకృష్ణ లక్ష రూపాయల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాతాదారుల కనీస డిపాజిట్ ద్వారానే ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తూ సేవలందిస్తున్న గాయత్రి బ్యాంక్ మరింతముందుకు వెళ్లాలని అన్నారు. ఏటిఎంలలో డబ్బులు ఎల్లవేళలా అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ గజేంద్ర తదితరులున్నారు.

## కల్లు మండువాలో దొంగల బీభత్సం

ముస్తాబాద్, ప్రభాతవార్త.







ముస్తాబాద్ మండలంలోని చికోడు గ్రామంలోని కల్లు మండువాలో దొంగలు బీభత్సం సృష్టించారు. కల్లు మండువాలో గల దాదాపు 40వేల రూపాయల ఖరీదు గల కల్లు లొట్లు (కల్లు కుండలను పగల గొట్టారు. అంతేగాకుండా దగ్గరలో ఉన్న రేణుక ఎల్లమ్మ గుడిలో కూడా దొంగతనం జరిగింది. దీంతో పాటు సమీపంలో ఉన్న పొల్లాల్లోని మిరుపకాయలతోపాటు దగ్గరలోని గొర్రెల మందలో నుంచి గొర్లను ఎత్తుకెళ్లారు. దాదాపుగా లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని గౌడ సంఘం గీత కార్మికులు తెలిపారు. అంతేగాకుండా ఇది ఆరంభం మాత్రమే అంటూ హెచ్చరికలు చేయడం కూడా జరిగిందని, దీని వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని గీత కార్మికులు తెలిపారు.

## రానున్న 21 రోజుల హుండీ ఆదాయం 2కోట్ల 52లక్షల 29వేలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి 21 రోజుల హుండీలను గురువారం ఆలయ ఓపెన్ స్లాబ్‌పై లెక్కించారు. 2 కోట్ల 52లక్షల 29వేల 580 రూపాయల నగదు రాగా, 287.1మిల్లి గ్రాముల బంగారం, 13 కిలోల 280 గ్రాముల వెండి సమకూరిందని ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ పర్యవేక్షకులు, ఆలయ ఉద్యోగులు శివరామకృష్ణ, భజన మండలి, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## పాత గొడవ మనస్సులో పెట్టుకొని దాడికి పాల్పడ్డారని ఫిర్యాదు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన మంజుల శ్రీనివాస్ తమపై అదే గ్రామానికి చెందిన కొందరు పాత గొడవ మనస్సులో పెట్టుకొని దాడికి పాల్పడ్డారని ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 16న సాయంత్రం వేళ వీరగోని రాజేశం కూతురు గొట్ట ముక్కుల సౌజన్య అనే ఆమె తమ ఇంటి ముందు ఉన్న షాప్‌కు వచ్చి వెళ్లిందని, ఈ క్రమంలో తాను ఇంట్లోకి వెళ్లడాన్ని గమనించి సౌజన్య తన తల్లి వీరగోని భాగ్యమ్మ, వీరగోని రాజమ్మ ముగ్గురు కలిసి పాత గొడవలను మనస్సులో పెట్టుకొని ఇంటి ముందుకు వచ్చి నానా బూతులు తిట్టారని, ఆపై ఇంటిపై కంకర రాళ్లు విసిరారని, రాత్రి సమయంలో నా భర్త శ్రీనివాస్ ఇంటికి రాగా, అది చూసి వీరగోని శ్రీనాథ్, వీరగోని రాజేశం, విజయ్, వీరగోని శేఖర్, వీరగోని శివ, వీరగోని భాగ్యమ్మ, గొట్టిముక్కుల సౌజన్య, రాజమణి, తమ ఇంట్లోకి వచ్చి నానా బూతులు తిట్టడమే కాకుండా, దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, తన కొడుకు సిద్ధార్థ దీన్ని ఫోన్‌లో వీడియో తీస్తుండగా, శ్రీనాథ్ ఫోన్ గుంజుకున్నాడని తెలిపారు. అక్కడే ఉన్న కొందరువ్యక్తులు గొడవను ఆపి, గాయ పడ్డ తమను ఆసుపత్రికి తరలించారని, దాడికి పాల్పడ్డ వారి నుంచి తమకు ప్రాణ భయం ఉందని తెలిపారు. దాడికి పాల్పడ్డ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని 14వ,15వ వార్డులలోని బోయవాడ, మార్కండేయ ఆలయం దగ్గర కేంద్ర ప్రభుత్వ పథకమైన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు, అయుష్మాన్ భారత్, పిఎం విశ్వకర్మ యోజన, ముద్ర లోన్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఉజ్వల కాంగ్రెస్ సిలిండర్, కిసాన్ నిధి కింద రైతులకు సంవత్సరానికి రూ.6వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క పథకాన్ని నిరుపేదలకు అందించాలని ప్రధాని మోదీ ఆశయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పి బ్యాంక్ ఆఫీసర్స్, హెల్త్ డిపార్ట్‌మెంట్, అంగన్‌వాడీలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు, చెక్‌డ్యాంల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ జువ్వాడికి వినతి



మెట్‌పల్లి - ప్రభాతవార్త :మండలంలోని ఆత్మకూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్ద చెరువు మత్తడి మరమ్మత్తులు, పెద్దవాగుపై నిర్మించిన చెక్ డ్యాం లీకేజి మరమ్మత్తులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుకు ఆత్మకూర్ గ్రామ ప్రజలు, రైతులు కలిసి విన్నవించి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మరమ్మత్తులకు సంబంధించిన నిధులు మంజూరు చేసి చెక్‌డ్యామ్ లీకేజి ఆపాలని చెక్ డ్యామ్ పక్కన ఉన్న రోడ్ కోతకు గురి కాకుండా చేయాలని కోరారు. దుబాలా వాగులో కొత్త చెక్ డ్యామ్ మంజూరు చేయమని కోరారు. అలాగే వరద కాలువ నుండి లిఫ్ట్ ద్వారా పెద్ద చెరువు నింపడానికి లిఫ్ట్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలివేరి దిలీప్, నేరేళ్ళ శ్రీను, కనాకట్టు శేఖర్, కుంట బాలరాజు, మాసం రాజం, కుంట కోలాల నర్సారెడ్డి, పసుల నర్సయ్య, గంగారెడ్డి, కాటిపెల్లి ప్రతీప్, కాటిపెల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణానికి చెందిన నక్క కళ్యాణ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్, శేఖ్, మహ్మద్, బుర్ర మహేందర్, తదితరులున్నారు.

## పెద్దాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దపూర్ గ్రామంలో బుధవారం రోజున కల్లేపెల్లి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ బిఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కల్లేపెల్లి లింగయ్య హాజరయ్యారు. ఈ టోర్నమెంట్ మొదటి బహుమతి గెలిచిన విజేత మల్లారపు రాజు, రెండో బహుమతి విజేత చొప్పరి అనిల్,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విజేత మామిడిపెల్లి సురేందర్,బెస్ట్ బౌలర్ విజేత,కల్లెపెల్లి సురేందర్ నిలిచారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు కల్లేపెల్లి లింగయ్య చేతుల మీదుగా ప్రైజ్ మనీ,ట్రోఫీ నీ అందించడం జరిగింది.

## వైభవంగా శ్రీ మల్లికార్జునస్వామి నాగవెల్లి పట్నం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపెల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో బుధవారం నాగవెల్లి పట్నం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఒగ్గు కళాకారుల మంత్రోచ్చరణల మధ్య భక్తులు బోనాలు సమర్పించి రంగురంగుల ముగ్గులతో నాగవెల్లి పటాన్నివేసి దేవతామూర్తులు అగ్నిగుండం ప్రదేశం తర్వాత నాగవెల్లి పట్నాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయాన్ని బంతి పూలతో అందంగా ముస్తాబు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై శ్రీ మల్లికార్జునస్వామి నాగవెల్లి పట్నాన్ని తిలకించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, నాగవెల్లి పట్నానికి హాజరై భక్తుల్ని చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సింగిరెడ్డి ఎల్లవ్వ,రాజేశ్వర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు సామ రాజేశ్వర్‌రెడ్డి,పెద్ది రాజేశం,బద్దం మల్లారెడ్డి,కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి,మహిపాల్‌రెడ్డి,ఏలేటి మల్లారెడ్డి,లత తో పాటు నాయకులు తిరుమల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రామయ్య, తిరుపతిరెడ్డి, లత, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరామ అక్షింతల పంపిణీ

**చింతపల్లి, ప్రభాతవార్త:**
చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంఅలని ఆంజనేయ శివాలయ స్వామి దేవాలయంలో గ్రామ పెద్దలచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు చప్పులతో భజన కార్యక్రమములతో గ్రామంఅలని పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. అయోధ్య శ్రీరామమందిర అక్షింతలను, రామమందిర ఫోటో, కరపత్రమును ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పురోహితులు నరసింహా వర్మ గౌడుగు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని పూజిత అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. ఆ శ్రీరాముని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాచార రంగయ్య, మాజీ సర్పంచ్ కర్నాటి శ్రీను, కండక్టర్ మోహన్, మిడిదొడ్డి యాదయ్య, గండికోట శీను, జగన్ చారి, నాగిళ్ల పెద్ద బాలయ్య, బండ్ల శివ, యాచారం శివ, మనుకుంట్ల నరసింహ, యాచారం మహేష్, దండేట్కర్ నరసింహ, యాచారం బాలకృష్ణ, యాచారం జగన్, యాచారం పెద్ద మల్లయ్య, విట్టల్ రెడ్డి, ఏర్పుల మల్లేష్, అరెకంటి జంగయ్య, గణేష్, నాగిళ్ల రమేష్, శ్రీరామ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పిఎస్ భక్తులాపురం గ్రామశాఖ అధ్యక్షుడిగా ఇరుగు రమేష్ మాదిగ

**పెన్‌పహాడ్,17జనవరి,ప్రభాతవార్త:**



ఎమ్మార్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, మాదిగ ఆదేశాల మేరకు సూర్యాపేట నియోజకవర్గం పెన్‌పహాడ్ మండలం భక్తుల పురం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామశాఖ అధ్యక్షులుగా ఇరుగు రమేష్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లేటి లక్ష్మణ్ మాదిగ నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేడి పాపన్న నాయకత్వంలో సంఘాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తామన్నారు. మాదిగల హక్కులకై మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏబిసిడి వర్గీకరణ లక్షనయంగా పాపన్న నాయకత్వంలో ప్రతి గ్రామం నుండి ఉద్యమంలో భాగాస్వాములు అవుతామన్నారు. డప్పు కొట్టే మాదిగనుండి చెప్పు కుట్టే మాదిగకు ప్రభుత్వం 5వేల రూపాయల పెన్షన్ మంజూరు చేసేవరకు పాపన్న నాయకత్వంలో ఉద్యమం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ, గ్రామ ప్రధాన కార్యదర్శి నెమ్మాది సతీష్ , రామకృష్ణ, శివ , లోకేష్, నాగార్జున, శరత్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు గురించి కెటిఆర్ మాట్లాడడం సిగ్గుచేటు

**గుర్రంపోడ్, జనవరి 17, ప్రభాతవార్త:**



సర్పంచ్ పెండింగ్ బిల్లుల గురించి గళం విప్పుతానని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని మాజీ మంత్రి కెటిఆర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ గుర్రంపోడ్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ళు అధికారంలో ఉండి సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయకుండా అప్పులపాలు చేసింది మీ ప్రభుత్వమే కదా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వంలోఉన్నన్ని రోజులు గుర్తుకు రాని సర్పంచ్‌లు మీకు ఇప్పుడు గుర్తొచ్చారా అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేసింది కాబట్టే ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిండా రెండు నెలలు కాలేదు అప్పుడే మీ నోర్లు లేస్తున్నాయంటే అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని అందులో బిఆర్ఎస్ నాయకులకు సందేహం అవసరం లేదని ఆయన ఎద్దేవా చేశారు.

## ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి పడి వ్యక్తి మృతి

**ఆత్మకూరు,17జనవరి,ప్రభాతవార్త:**



బైక్‌పై నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా రాయినిగూడెం గ్రామానికి చెందిన బల్లోజు రామాంజాచారి సూర్యాపేట మున్సిపాలిటీనందు ఔట్‌సోర్సింగ్ కింద ఎలక్ట్రీషిన్‌గా పని చేస్తున్నాడు. మున్సిపాలిటీనందు తన విధులు ముగించుకుని తన అత్తగారి గ్రామమైన కందగట్లకు వెళ్లి తిరుగు ప్రయాణంలో సుమారు 7:30 సమయంలో నిమికల్ గ్రామ శివారులోని కాటమయ్య గుడి వద్ద బైక్ అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలోకి పడిపోయింది. ఈ ఘటనలో రామాంజాచారి మృతి చెందాడు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## అయోధ్య రాముడు అందరికి ఆదర్శం : శివరామకృష్ణ

**నాగార్జునసాగర్, జనవరి 17, ప్రభాతవార్త:**
అందరికీ అయోధ్య శ్రీరాముడు ఆదర్శనీయుడు అని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శివరామకృష్ణ అన్నారు. భారతీయ సంస్కృతిక సనాతన ధర్మాలతో ముడిపడి ఉన్నదని అన్నారు. పైలాన్ కాలనీ కోదండ రామాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ అయోధ్య రామ మందిరంలో 22వ తేదిన జరుగు చున్న బాల రామ విగ్రహ ప్రతిష్ట దాని విశిష్టత ఆరోజు నిర్వహించాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఆరోజు అయోధ్యగా జరుగు కార్యక్రమానికి దేశవ్యాప్తంగా లక్షలాదిమంది అయోధ్య బాలరామ ప్రతిష్ట కార్య క్రమంలో పాల్గొనుచున్నారు. అదేవిధంగా మన ఊరిలో మన రామ భక్తులందరూ శ్రీ కోదండ రామాలయం ఈ వేడుకను ఘనంగా నిర్వహించ కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకట శివకుమార్‌శర్మ, కౌన్సిలర్ రమేష్ జి, బాలాజీ రాములు, మల్లికార్జునరావు, శ్రీనివాసరావు, సాయి, నరసింహారావు, సత్యనారాయణ రెడ్డి, శ్రీను, యోగేష్, చేతన్, గోపి, వివేక్వర్ధన్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాల లచమ్మ మృతి బాధాకరం

...శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్



**చందంపేట,17జనవరి,ప్రభాతవార్త:**
చందంపేట మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య తల్లి ముత్యాల లచమ్మ మృతి బాధాకరం అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్‌లు అన్నారు. కంబాలపల్లి గ్రామంలో లచమ్మ దశదిన కార్యక్రమంలో వారు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లచమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గులు తెలుగు సంస్కృతికి ప్రతీకలు : ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

**కేతేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త:**



ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ముగ్గులు తెలుగు సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీకలు అని కేతేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో మైక్రోజ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొని మాట్లాడారు. కేతేపల్లి సర్పంచ్ జటంగి ముత్తమ్మ మాట్లాడుతూ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. విజేతలకు బహుమతులతో పాటు పోటీలో పాల్గొన్న వారందరికి బహుమతులు అందించామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు గ్రామ మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణం కోసం బూరి విరాళం

**బీబీనగర్, జనవరి 17 ప్రభాతవార్త**
బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మూల విరాట్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ రాజ గోపురం-విమాన గోపురం, ఇతర కట్టడాల కోసం హైదరాబాద్‌లోని చంపాపేటకు చెందిన ప్రొద్దుటూరి రవీందర్‌గుప్తా- రమాదేవిల దంతపలు తమవంతు విరాళంగా సమకూర్చిన రూ.లక్షా 116లను ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రావమల్ల శ్రీనివాసులు, ధర్మకర్తలు బచ్చు అశోక్ గుప్తా, డబ్బీకార్ రాజేశ్వర్, ఆర్గనైజర్ మదుపు రాకేష్ తదితరులున్నారు. ఆలయ నిర్మాణం కోసం విరాళాన్ని అందజేసిన దాతలను అభినందించారు.



## పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

..ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

*దేవరకొండ,17జనవరి,ప్రభాతవార్త:*



పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నియోజకవర్గంలోని వివిద మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసి మాట్లాడారు. సంక్షేమ పథకాలను ఎంతో పారదర్శకంగా అమలు చేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరాములు, వివిద మండలాల ఎమ్మార్వోలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ఎంపిఎల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలని వినతి

*చిట్యాల రూరల్, జనవరి 17,ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామశివారులో ఉన్న ఎంపిఎల్ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్, ఐరన్ పరిశ్రమ విస్తరణపై ఈనెల 19న జరిగే ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలని కోరుతూ వెలిమినేడు గ్రామానికి చెందిన బైకానినాగరాజు, నెల్లికంటి నర్సింహారెడ్డి, ఏర్పుల శ్రీశైలం, దుర్గం లింగస్వామి, తాటికొండ రాజు, బైకాని మహేష్‌లు బుధవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికే పరిశ్రమలతో ఈ ప్రాంత ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పరిశ్రమ విస్తరణ జరిగితే తీవ్ర కాలుష్యంతో వ్యవసాయ పంటలు పండకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని పేర్కొన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను గ్రామాలకు దూరంగా తరలించాలని కోరారు.

## సిపిఐఎం గ్రామశాఖ కార్యదర్శిగా పామనగల్ల దశరథ

*చిట్యాల రూరల్, జనవరి 17,ప్రభాతవార్త:*



చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలో సిపిఐఎం పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకుడు నకిరేకంటి రాములు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామశాఖ నూతన కార్యదర్శిగా పామనగల్ల దశరథ సభ్యులు ఆపార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా దశరథ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం సీనియర్ నాయకులు పామనగల్ల అచ్చాలు, మండల నాయకులు ఐతరాజు నర్సింహ్మా, గ్రామశాఖ నాయకులు కట్ట వెంకటేశం, కొమ్మనపల్లి గోపాలు, దొడ్డి యాదయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు నేత జ్యోతి బసు ఆదర్శనీయుడు

సిపిఐఎం జిల్లా కమిటి సభ్యుడు జిట్టనగేష్

*చిట్యాల రూరల్, జనవరి 17,ప్రభాతవార్త:*

అవినీతి మచ్చలేని పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని సిపిఐఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల గ్రామంలో సిపిఐఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం కమ్యూనిస్టు నేత, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి బసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నగేష్‌మాట్లాడుతూ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన జ్యోతిబసు పార్టీబలోపేతానికి ఎంతగానో కృషి చేశారన్నారు.దోపిడి రాజ్యం పోయి, ఎర్రజెండా అధికారంలోకి వస్తేనే దేశఅభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. ఇరవై నాలుగేళ్ళ



సుదీర్ఘ కాలంగా ముఖ్యమంత్రిగా సేవలందించిన మహానేత జ్యోతిబసు అనిఆయన సేవలను కొనియాడారు. ఆపార్టీ సీనియర్ నాయకుడు నకిరేకంటి రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐఎం సీనియర్ నాయకులు పామనగుల్ల అచ్చాలు, మండలనాయకులు ఐతరాజు నర్సింహ్మా, గ్రామశాఖ నాయకులు జిట్టవెంకటేశం, కొమ్మనపల్లిగోపాలు, దొడ్డియాదయ్యా, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

చిట్యాల ఎస్ఐ రవి



**చిట్యాల రూరల్, జనవరి 17,ప్రభాతవార్త:** క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చిట్యాల ఎస్ఐ రవి అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆగ్రామానికి చెందిన శివశెట్టినిమ్మయ్య అన్నమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుల సహకారంతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల క్రీడా మైదానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా బుధవారం జరుగుతున్న ఫైనల్ మ్యాచ్‌కు ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం వల్ల ఉద్యోగ అవకాశాలు మెరుగుపర్చుకోవచ్చని ప్రత్యేక కోటాల్లో ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. అనంతరం యువకులతో కలిసి కొద్దిసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈకార్యక్రమంలో చెరుకు రామలింగం,బొడిగె సాయికుమార్, కొయగూర శ్రీనివాస్,నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణను నిలిపివేయాలని ఫిర్యాదు

*చిట్యాల రూరల్, జనవరి 17,ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో ఉన్న ఎంపిఎల్ స్టీల్ ఇండస్ట్రీస్ పరిశ్రమ విస్తరణను నిలిపివేయించాలని కోరుతూ వెలిమినేడు గ్రామానికి చెందిన న్యూ ఆదర్శ్ యూత్ సభ్యులు చిట్యాల తహశీల్దార్ జి. దశరథకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈనెల 19న పరిశ్రమ విస్తరణపై నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ అనుమతులు ఇవ్వకుండా నిలుపుదల చేయించాలని వినతిలో పేర్కొన్నారు. ఇప్పటికే పరిశ్రమల వల్ల వెలిమినేడు కాలుష్యపు కోరల్లో చిక్కుకుందని పరిశ్రమ కాలుష్యం నుంచి గ్రామాలను కాపాడేందుకు పరిశ్రమల విస్తరణకు అనుమతులు ఇవ్వవద్దని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూత్ సభ్యులు కొమ్మగోనిభిక్షం, నాతి సతీష్, నాతిరాజు, ఎండి ఇమ్రాన్, అరూరి శివప్రజాపతి, పి.లింగస్వామి, వరికుప్పల శేఖర్, తదితరులు ఉన్నారు.

## చైనా మాంజతో ఇరువురికి తీవ్ర గాయాలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



పోచంపల్లి పురపాలక కేంద్రంలో రంజిత్ కుమార్ స్థానిక విజయదుర్గ రైస్ మిల్లు హమాలీ కాంట్రాక్టర్‌గా పని చేస్తూ ఉండగా మధ్యాహ్నం మూడున్నర గంటలకు భోజనానికి తిరిగి మళ్లీ రైస్ మిల్ వద్దకు బైక్ పైకి వెళ్తుండగా పాతకోటలో ఒక్కసారిగా రోడ్డుపై చైనా మంజ ఎదురొచ్చి మెడకు తగలడంతో మెడకు తీవ్ర గాయం కావడంతో హుటాహుటిన ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. శివరెడ్డి గూడెం గ్రామానికి చెందిన విబికేగా పనిచేస్తున్న మేకల సునీత రెడ్డి పని నిమిత్తం వెలుగు ఆఫీస్‌కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో స్థానిక సాయిరాం థియేటర్ శివాజీ విగ్రహం వద్ద రోడ్డుపై చైనా మంజాగ తగలడంతో మెడకు తీవ్ర గాయం అయింది. కాగా తను హెల్మెట్ ధరించి ఉండటంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఇలాంటి ప్రమాదాలకు గురిచేస్తున్న చైనా మంజాని వెంటనే నిషేధించాలని స్థానికులు చెబుతున్నారు.

## గుండాలలో పూర్వ విద్యార్ధుల సమ్మేళనం

*గుండాల ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986-87 సంవత్సరం గ్రామంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల విద్యాధికారి గార్లపాటి సోమిరెడ్డి మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు క్రమశిక్షణ బోధించిన విధానము అలవర్చుకొని మేము ఆశించిన స్థాయిలో స్థిరపడ్డారని అభినందించారు. అనంతరం చదువు చెప్పిన ఉపాధ్యాయులను జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ పూర్వ విద్యార్థులచే పాఠశాల ముందు దాదాపుగా రూ.1లక్షతో ఆర్చి నిర్మించి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు చనిపోయిన ఉపాధ్యాయులను, విద్యార్థులను స్మరించుకుని, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అంబటి నరసయ్య, ఆలేటి సంజీవ రెడ్డి, జానకి రాములు, సత్యనారాయణ, నిర్వహణ కమిటీ మండల కౌషల్, నెంబర్ ఎండి.షర్ఫుద్దీన్, అట్ల నర్సి రెడ్డి, బండారి యాదగిరి, బయ్యని చంద్రశేఖర్, దౌపాటి బక్కయ్య, బోయినపల్లి శైలజ, కరుణ, జయప్రద, సువర్ణ, సరస్వతి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.



# మనువాద పాలకులకు గుణపాఠం చెప్పాలి: ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి రవి

మిర్యాలగూడ, జనవరి 17 ప్రభాతవార్త

మనువాద పాలకులకు ప్రజలే గుణపాఠం చెప్పాలని, అ దిశగా ప్రజాసంఘాలు సంసిద్ధంకావాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఎఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ వస్కుల మట్టయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించిన రైతు, వ్యవసాయ, కార్మిక, మైదాన ప్రాంత గిరిజన సంఘాల రాష్ట్ర కమిటీల సంయుక్త సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం మనువాద భావజాలాన్ని పెంపొందిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుందన్నారు. పోరాడే వ్యక్తులు శక్తులను తప్పుడు కేసులతో నిర్భదిస్తుందని అరోపించారు. మూడోసారి అధికారం కోసం రామమందిరం నిర్మాణం పేరుతో మభ్యపెడుతుందన్నారు. అదే విధంగా కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చొరవచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐకేఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెద్దారపు రమేష్, హంసారెడ్డి, చంద్రయ్య, కొమురయ్య, బాబురావు, ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



## అద్దంకి దయాకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

### తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల రంజిత్



తుంగతుర్తి, జనవరి 17 ప్రభాతవార్త:

గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అపజయం పాలై, కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో అప్పటి అధికార బీఆర్ఎస్ విజయాలతో దూసుకపోతున్న సందర్భంలో పేరున్న నాయకులు సైతం పక్క పార్టీల వైపు చూస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ గొంతుకగా పనిచేసిన నాయకుడు అద్దంకి దయాకర్ అన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకుడు, చివరి క్షణంలో పార్టీ టికెట్ ఇవ్వకపోయిన పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేసి పార్టీ పట్ల నిబద్ధతను చూపించిన నాయకుడు దయాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తదుపరి మంత్రి వర్గ విస్తరణలో పార్టీ విధేయుడు, తెలంగాణ ఉద్యమంలో ఆచార్య కోదండరాంతో కలిసి జేఏసీ ద్వారా ప్రతి గ్రామాన్ని తిరిగి ఉద్యమ ఆకాంక్షను ప్రజల్లో రేకెత్తించిన నాయకుడు, ఉన్నత విద్యావంతుడు అయిన అద్దంకి దయాకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల రంజిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పోతురాజు సురేష్, పోలేపాక సుదర్శన్, కాసర్ల వెంకటేష్, బాలే బాచి, కొమ్మరబోయిన మహేందర్ పాల్గొన్నారు.

## జంతు సంక్షేమ పక్షోత్సవాలను సద్వినియోగం చేసుకోండి

### -డా.రవి ప్రసాద్ సహాయ సంచాలకులు తుంగతుర్తి

తుంగతుర్తి, జనవరి 17 ప్రభాతవార్త:




మండల కేంద్రంలో స్థానిక ఏరియా పశువైద్యశాఖ తుంగతుర్తి నందు సంక్షేమ పక్షోత్సవాలు ఉచిత రేబీస్ వ్యాధి నివారణకు టీకాలు సందర్భంగా డాక్టర్ రవి ప్రసాద్ సహాయ సంచాలకులు తుంగతుర్తి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ సూర్యాపేట నుండి జనవరి 14 నుండి జనవరి 31 వరకు 15రోజులు ఈ పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఇండ్లలో పెంచుకునే కుక్కలను, కుక్కపిల్లలను వాటికి యాంటీ రేబీస్ ఇంజక్షన్లు ఇవ్వడం జరుగుతుంది. కనుక ప్రజలందరూ ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకవాల్సిందిగా కోరారు. ఈ 15రోజులు అందుబాటులో ఉంటామని ఎవరి క్కులైనా తీసుకవచ్చి ఇంజక్షన్ చేయించుకుని పోగలరు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎ.నరేష్, డా.బి.మమత, సుష్మ, తుంగతుర్తి బుచ్చిబాబు ఆఫీస్ సబార్డినేట్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో పేలిన గ్యాస్ సిలిండర్

తుంగతుర్తి, జనవరి 17 ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా తుంగతురిత మండలం ఏనేకుంట తండాలో గా ్యస్ సిలిండర్ పేలి ఇద్దరికి తీవ్ర గాయలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన బానోతు అమృత తన మనవరాలితో కలిసి ఇంట్లో ఉండగా గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఇద్దరికి బానోతు అమృత, బానోతు జయ తీవ్ర గాయాలైయ్యాయి. వారిని వెంటనే చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట నుండి హైద్రాబాద్ ఆసుపత్రికి తరలించారు.

## గడపగడపకు అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

వేములపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:



మండల పరిధిలోని లక్ష్మిదేవిగూడెం గ్రామంలో బుధవారం శ్రీలక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి మాలాధరణ స్వాములు, భక్తులు అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ కార్యక్రమంలో భాగంగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో సూర ్యకుమార్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి పాటలతో గ్రామంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి అయోధ్య శ్రీరామమందిర అక్షింతలను రామమందిర ఫోటో , కరపత్రంను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు దీక్ష స్వాములు భక్తులు మాట్లాడుతూ అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని పూజిత అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. శ్రీరాముని అశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వాములు, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడులను బలోపేతం చేయాలి

### -ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

: మాడ్గులపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:

ప్రజాప్రతినిధులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు స్థానిక సర్కారు బడుల్లో చదివేలా ప్రోత్సహించి సర్కారు బడులను బలోపేతం చేయాలని శాసనమండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ బడులన బలోపేతం చేయాల్సిన సామాజిక బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్లెంల సైదులు, జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ మోసిన్ ఆలీ, షేక్ మౌలాలి, ఎంపిటిసిలు యాతం కలింగరెడ్డి, కొత్త దశరథ, బట్టు రాధ, జిల్లా రేణుక, కత్తి కనకరెడ్డి, వెన్న కమలమ ్మ, మసిముక్కు రజితతో పాటు మండల స్థాయి అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.




## జయశంకర్ విగ్రహాన్ని కూల్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ, జనవరి 17 ప్రభాతవార్త



హైద్రాబాద్‌లోని శేర్‌లింగంపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని కూల్చిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని బిసి జెఏసి అధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అమరవీరులస్థూపం వద్ద జయశంకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిసి జెఏసి నాయకులు కోల సైదులుముదిరాజ్, మహేష్‌గౌడ్,బంటు కవితలు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు దశదిశ చూపిన తెలంగాణ మేధావి జయశంకర్ విగ్రహం కూల్చడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు జయరాజు, జవ్వాజి సత్యనారాయణయాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్, మోసిన్‌అలీ, మురళి, సుధాకర్, వెంకటేశ్వర్లు, ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

మిర్యాలగూడ, జనవరి 17 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం అశోక్‌నగర్ సమీపంలో గల వర్షిత హాస్పిటల్‌లో లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ అధ్వర్యంలో ఈనెల 19న ఉచత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పట్టణ లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కర్నాటి రమేష్, లింగయ్య, వర్షిత హాస్పిటల్ చైర్మన్ కూటాల రాంబాబులు తెలిపారు. బుధవారం స్థానికంగా వారు మాట్లాడుతూ అత్యంత ఖర్చుతో కూడిన క్యానర్స్, కీడ్నీ, గుండె, సబంధిత రోగనిర్ధారణ పరీక్షలను పేదవారికి ఉచితం చేయనున్నట్లు తెలిపారు. హైద్రాబాద్‌కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ రమాకాంత్‌రెడ్డి, ముత్రపిండాల వైద్య నిపుణుడు డాక్టర్ అమన్‌చంద్రపాండే, క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ రోహిత్‌రెడ్డి, డాక్టర్ నివాళికలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎమ్మెల్యే బిఎల్‌అర్‌కు నోట్‌పుస్తకాల అందజేత

మిర్యాలగూడ, జనవరి 17 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని 15వ వార్డు హౌసింగ్‌బోర్డు మస్జీద్ కమిటి అధ్యక్షులు ఎండి ఇక్బాల్‌షరీఫ్ అధ్వర్యంలో కౌన్సిలర్ రుణాల్‌రెడ్డితో కలిసి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మస్జీద్ కమిటి తరుపున నోట్‌పుస్తకాలు ఎమ్మెల్యే బిఎల్‌అర్‌కు అందజేశారు. అయన వెంట మస్జీద్‌ఇమామ్ ఎండి హాఫీజ్‌అన్సారి, మౌజన్ సయ్యద్‌కరీం, మస్జీద్ కమిటి సెక్రటరీ సయ్యద్ మక్సూద్‌పాషా, కోశాధికారి నసీర్, సభ్యులు నజీర్, బాజీబాబాలున్నారు.

# అంత అయోమయమే-గ్యారంటీ దరఖాస్తులే లెక్కలోకి

**-ప్రభుత్వం పంపిణీ చేసిన ఫారాల్లోని వివరాలే ఆన్‌లైన్‌లో నమోదు**

**-తెల్లకాగితాలపై వచ్చిన అర్జీలకు నో ఎంట్రీ!**

**-రేషన్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు**

*గుండాల ప్రభాతవార్త:*

ఆరు గ్యారంటీ పథకాలు రేషన్ కార్డు ఉన్నవారికేనా? అంటే అవుననే తెలుస్తున్నది. అర్హులైనవారు రేషన్ కార్డు లేకపోయినా తెల్లకాగితంపై అర్జీ పెట్టుకుని దరఖాస్తు చేసుకోవచ్చని నాయకులు, అధికారులు చెప్పిన మాటలు వట్టివేనని అర్థమవుతున్నది. ప్రజాపాలన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్లోక నమోదు చేసే ప్రక్రియలో ప్రభుత్వం అందజేసిన దరఖాస్తు ఫారాల్లోని సమాచారాన్ని మాత్రమే ఆన్‌లైన్‌లో ఎంటీ చేస్తున్నారు. తెల్లకాగితంపై రాసిచ్చిన అర్జీలను పక్కన పెడుతున్నటున తెలిసింది. రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే దరఖాస్తులు అందజేసిన అధికార యంత్రాంగం ఫారాల్లోని వివరాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటుంది. ఐదు గ్యారంటీ పథకాలకు డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. రేషన్ కార్డులతో పాటు ఏ ఇతర సమస్యలు ఉన్నా తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. గత నెల 28 నుంచి జనవరి 6 వరకు జిల్లా పరిధిలోని 421 గ్రామపంచాయతీలో 14 వార్డు సభల్లో నిర్వహించిన ప్రజాపాలన సభల ద్వారా జిల్లాలో 2,64,922 దరఖాస్తులు వచ్చాయి. అతి తక్కువ ఆత్మకూర్(ఎం) మండలంలో రాగా అత్యధికంగా భువనగిరి మండలంలో ప్రజల నుంచి దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తుంది. ఇందులో గుండాల మండలంలో 9298 మంది దరఖాస్తులు 6 గ్యారంటీ స్కీముల్లో దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో అనేకమంది ఇతర పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో ప్రధానంగా అనేకమంది లబ్ధిదారులు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటికే దరఖాస్తులు ఆన్‌లైన్ చేశారు. తెల్లకాగితంపై రాసిచ్చిన అర్జీలను మాత్రం పక్కన పెట్టారు. ఆరు గ్యారంటీలతో పాటు ఇతర సమస్యలపై వేలాది మంది తెల్లకాగితంపై దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తులే అధికంగా ఉన్నాయి. గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవడానికి రేషన్ కార్డును తప్పనిసరిచేశారు. దీంతో చాలా మంది రేషన్ కార్డు కోసం తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో ఆధార్, రేషన్ కార్డుల నంబర్లు నింపాలని అడిగారు. అంతేకాకుండా రేషన్ కార్డు, లబ్ధిదారుల జిరాక్స్ పత్రాలను జతచేయాలని సూచించారు. అలా జతచేసిన దరఖాస్తులను మాత్రమే ఎంట్రీ చేస్తున్నారు. వివిధ సమస్యలపై తెల్లకాగితంపై రాసి ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆయా శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్తున్నారు. తప్ప ఆన్ లైన్‌లో మాత్రం నమోదు చేయడం లేదు. రేషన్ కార్డు లేకపోతే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే ఆరు గ్యారెంటీ స్కీముల్లో లబ్ధి పొందలేని పరిస్థితి దాపురించడంతో గ్రామీణ ప్రాంతాల్లోని నిలువ నీడలేని అనేకమంది లబ్ధిదారులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టినా ఆరు గ్యారెంటీ స్కీముల్లో లబ్ధి పొందడానికి అర్హులైన లబ్ధిదారులందరికీ తొలుత నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి గ్రామాల్లో నెలకొన్న గందరగోళానికి సంబంధిత అధికారులు ఏ మేరకు స్పందించి సమస్యలను పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే.




# సూర్యాపేట వార్త

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

*డిండి, జనవరి 17,ప్రభాతవార్త*



డిండి మండలంలోని గోనబోయినపల్లి, సింగరాజుపల్లి, చెరుకుపల్లి, తవక్లాపూర్, కందుకూరు తదితర గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు బుధవారం దేవరకొండ శాసనసభ్యులు, శాసనసభ ప్యానెల్ స్పీకర్ నేనావత్ బాలునాయక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ తిరుపతయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యామనాయక్,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, బద్దెల శ్రీను, లక్‌పతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి భవనానికి మంత్రి భూమిపూజ

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*



జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో 23కోట్ల 75 లక్షల రూ.ల వ్యయంతో నిర్మించ నున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ భవనంకు భూమి పూజ చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,ఎస్.పి.చందన దీప్తి,రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ డి.ఈ.అజీజ్,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా రాజకుమారి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు,ఇంఛార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.

# వైద్య కళాశాలలో రోగులకు వైద్యసేవలకు అన్ని సౌకర్యాలు

### రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

నల్గొండ వైద్య కళాశాలలో రోగులకు వైద్య సేవలు అందించేలా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు రాష్ట్ర ఆర్‌బి శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్ భవనానికి భూమి పూజ చేసిన అనంతరం మెడికల్ కళాశాలలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్,విద్యుత్‌శాఖ అధికారులతో వైద్య కళాశాలలో సౌకర్యాలు,సమస్యలపై సమీక్షించి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మెడికల్ కళాశాల నూతన భవన నిర్మాణం పనులపై సమీక్షించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మెడికల్ కళాశాలకు కావలసిన వైద్య పరికరాలు,మౌలిక సదుపాయాలు ఫిబ్రవరి నెలాఖరు లోగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మెడికల్ కళాశాలలో ఈలైబ్రరీ కోసం 40కంప్యూటర్లు తన సొంత నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డెల్ కంప్యూటర్స్ ఏర్పాటుకు నిధులు చెల్లించి వారంరోజుల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేయనున్నట్లు, అదేవిధంగా సర్జరీ చేసిన తర్వాత స్టెరిలైజ్ చేసే ఆటోక్లేవ్,బ్లడ్ బ్యాంక్ అభివృద్ధికి తన స్వంత నిధులు మంజూరు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. మెడికల్ కళాశాలకు ల్యాప్రో స్కోపిక్ మెషిన్,ఇతర సంబంధించిన సమస్యలపై వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్,టిఎస్ఎంఎస్. ఐడిసి.,ఎండి ఆర్.విక్రమ్‌తో ఫోన్‌లో మాట్లాడి అప్పటికప్పుడే సమస్యలు పరిష్కారానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో వైద్య కళాశాలలో కరెంటు కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈసమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమారి,వైస్ ప్రిన్సిపాల్ డా.నిత్యానంద,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లచ్చు,ఎస్పీడీసీఎల్ ఎస్.ఈ. చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి నల్గొండ ప్రజలు నాపై పెద్ద బాధ్యత పెట్టారని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లగొండలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నల్గొండ ప్రజలకి ఏ కష్టం వచ్చినా నా ఇంటి గుమ్మం మీకోసం తెరిచే ఉంటుందని, రాబోయే రోజుల్లో నల్గొండ నలువైపులా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి బిసి,ఎస్సి,ఎస్టీ, మైనార్టీ నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తామన్నారు. ఫిబ్రవరి లో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని, గత ప్రభుత్వంలో జరిగినట్టు పేపర్‌లీక్‌లు లేకుండా యుపిఎస్‌సి తరహాలో గ్రూప్స్ పరీక్షలని నిర్వహిస్తామన్నారు. నిరుద్యోగులకి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పాత ప్రభుత్వంలో ఎమ్మెల్యేల చుట్టూ తిరిగినట్టు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా లబ్ధిదారులకి సంక్షేమ ఫలాల్ని అందిస్తామని, ఆరోగ్యశ్రీని ఇప్పటికే 10 లక్షల రూపాయలకి పెంచామన్నారు.మహిళా సోదరిమనులకి ఇప్పటికె ఉచిత బస్ ప్రయాణం ప్రారంభించామని, 6 గ్యారంటీలను 100 శాతం అమలు చేస్తామన్నారు. క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం పై నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్గొండలో బిజీ బిజీగా గడిపారు.నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఆర్గానిక్ విలేజ్ హోటల్ ని ప్రారంభించారు.అనంతరం నల్గొండ పట్టణానికి చేరుకున్న మంత్రి.. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో కలిసి శివాజీనగర్ సెంటర్ నుంచి పానగల్ రోడ్డు వరకు 90 లక్షల రూపాయల యన్‌సిపి నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకి శంకుస్థాపన చేసారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి,అదనపు కలెక్టర్ (రెవెన్యూ)జె .శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ కందు కూరి వెంకటేశ్వర్లు,పబ్లిక్ హెల్త్ ఈ ఈ సత్య నారాయణ,ఆర్.డి. ఓ.రవి,ఎం.ఆర్. ఓ శ్రీనివాస్, ఇంఛార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బ గోని రమేష్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తీవ్ర స్వస్థతకులోనై తాటి చెట్టుపైనే గీతా కార్మికుడు మృతి

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రం పరిధిలోని రాజన్న గూడెం గ్రామానికి చెందిన సూదగాని లక్ష్మయ్య తీవ్ర స్వస్థతలోనై బుధవారం ఉదయం తాటి చెట్టు పైన మృతి చెందాడు. మోత్కూర్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. తీవ్ర అస్వస్థకు లోనై తాటి చెట్టుపైనే మృతి చెందాడని తెలిపారు. మృతుని కుటుంబానికి ముగ్గురు కుమారులు, ఒక కూతురు, భార్య ఉన్నారు. మృతుని వయస్సు 70 సంవత్సరాలు కేసు నమోదు చేసి ఎంక్వయిరీ చేస్తున్నట్లు తెలిపారు.

## తీన్మార్ మల్లన్నను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు


మోత్కూర్ ప్రభాతవార్త:



బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో.కన్వీనర్ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా హైద్రాబాద్‌లోని వారి కార్యాలయంలో మోత్కూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండలం మైనార్టీ నాయకులు ఎండి.జావిద్, ఆకుల వెంకటేష్ గౌడ్, ఆకుల మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## తప్పుడు రిజ్రిసేషన్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

అడ్డగూడూరు ప్రభాతవార్త:



తప్పుడు రిజిస్ట్రేషన్ కేసులో బొడ్డుగూడెం గ్రామానికి చెందిన తుమ్మల వెంకటరెడ్డికి జైలు శిక్ష వెలువరిస్తూ రామన్నపేట జ్యుడీషియల్ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎస్.చందన బుధవారం తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళితే బొడ్డుగూడెం గ్రామానికి చెందిన తుమ్మల వెంకటరెడ్డి 2013లో 20 గుంటల వ్యవసాయ భూమిని సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన వెంకట లక్ష్మారెడ్డికి విక్రయించి రిజిస్ట్రేషన్ చేశాడు. తుమ్మల వెంకట్ రెడ్డి అదే భూమిని అంతకు ముందు 2008లో తన కొడుకుల పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. గతంలో కొడుకుల పేరున చేసిన రిజిస్ట్రేషన్ వివరాలు తెలిసి కూడా కావాలనే ఉద్దేశంతో గోప్యంగా ఉంచి మోసపూరిత తప్పుడు డబల్ రిజిస్ట్రేషన్ చేసినందుకు గాను సదరు వ్యక్తికి మూడేళ్ల శిక్షతో పాటుగా రూ.7వేలు జరిమాన విధిస్తూ రామన్నపేట జ్యూడిషియల్ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎస్.చందన తీర్పు వెలువరించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

## యువత స్వశక్తితో ఎదగాలి

### -దొంతం చంద్రశేఖర్ రెడ్డి

చింతపల్లి ప్రభాతవార్త:




యువత స్వశక్తితో ఎదగాలని చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో రాయినిగూడెం గ్రామానికి చెందిన నల్లగాసు ఆంజనేయులు నూతనంగా ఏర్పాటు చేసిన స్నేహా ఫ్రెష్ చికెన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ప్రతి రంగంలోనూ ముందు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, వర్కాల గ్రామ మాజీ సర్పంచ్ సమ్మిడి కిరణ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉడుత అక్రం యాదవ్, ఎలిశెట్టి గోవిండ్, రాయిని గూడెం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, అంజి, వెంకటేష్, గ్యార వెంకటయ్య, జకినాల వెంకటయ్య, దూదిమెట్ల మహేష్, దూదిమెట్ల మల్లయ్య, సందె వెంకటయ్య, పొలె జంగయ్య తదితరులు పాల్గొన్నారు.




## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

ఆలేరు, ప్రభాతవార్త:



నిజాలను వెలికితీసి నిర్భయంగా బహిర్గతం చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా వార్త తెలుగు దినపత్రిక పని చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో 2024 వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్త పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, సామాన్య ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తెస్తూ వారి పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాల్ రెడ్డి సామిరెడ్డి, ఎగ్గిడి రవి, వట్టిపల్లి రాజు, జెట్టా సిద్ధులు, మోటే శంకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టులు బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి: పెరపు రాములు

ఆలేరు, ప్రభాతవార్త:



ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో నామినేట్ పోస్టులో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెరపు రాములు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల కులగణన చెపట్టి స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్‌ను పంఎచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కులాగణన చేపట్టలని, బీసీలకు తగిన విధంగా రాజకీయ గుర్తింపు ఇవ్వాలని బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో బీసీ శాసనసభ్యులకు తగు ప్రాధాన్యత ఇవ్వలని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో నూతన బీసీ భవనముకు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ఉపాధ్యక్షులు కంమంపల్లి శ్రీరాములు, జంపాల ఆంజనేయు శలిరమేష్, జనగాం శంకరయ్య, ఎగిసి రవి, వట్టిపల్లి రాజు, రాంచందర్, జెట్ట సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ ఆత్మహత్య ఘటనపై తీవ్రంగా ఖండించిన దాసరి వీరన్న

మోత్కూర్ ప్రభాతవార్త:

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ ఆత్మహత్యకు కారణమైన తహసిల్దార్ సత్యనారాయణని వెంటనే సస్పెండ్ చేయాలని తహసిల్దార్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కో చైర్మన్ దాసరి వీరన్న బుధవారం పత్రిక సమావేశంలో పేర్కొన్నారు. బీబీపేట్ మండల కేంద్రంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీకాంత్ గత ఆరు నెలల నుండి ఐడీలు లేక జీతాలు రాక ఆర్థికంగా ఎంతో మనోవేదనకు గురయ్యారని, గత సంవత్సరం నవంబర్‌లో వాళ్ల అన్నయ్య ఆత్మహత్య చేసుకోవడం వల్ల ఇంకా కృంగిపోయారని, ఇలా అనేక రకాల ఇబ్బందుల కరాణంగా ఐడీలు వచ్చేవరకు నేను ఉద్యోగం చేయలేని పరిస్థితి ఉందని అర్థం చేసుకోవాలని, తన బంధువలతో డిప్యూటీ ఎమ్మార్వోకి సమాచారం ఇప్పించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పూర్వ వీఆర్ఏలు అందరికీ ఐడీలు ఇచ్చి జీతాలు చెల్లించమని చెప్పిన క్రమంలో బిబిపేట్ మండలానికి చెందిన పూర్వ వీఆర్ఏలకు ఐడీలు ఇష్యూ చేయుటకు ఎమ్మార్వో సంతకం అవసరం అయిన సందర్భంలో, మండలంలో పనిచేస్తున్న అందరి పేర్లను ఐడిలను రిఫర్ చేసి శ్రీకాంత్ డ్యూటీ సరిగా చేయట్లేదని తన పేరుపై ఐడి ఇవ్వకూడదని, తన పేరును ఆ జాబతాలోంచి కొట్టేసారని, దాని ఫలితంగా ఆ్రలెడీ జీతాలు లేక వాళ్ల అన్న చనిపోయిన కారణంతో, మనోవేదనతో ఉన్న శ్రీకాంత్ ఐడీ నెంబర్ ఇస్తున్న జాబితాలో తన పేరును ఎమ్మార్వో కొట్టివేశారనే కారణంతో ఇంకా మానసికంగా ఇబ్బంది పడి తట్టుకోలేక మంగళవారం అదే మండలానికి చెందిన చెరువలో దూకి ఆత్మహత్య చేసుకున్నారని, ఉద్యోగానికి రాకపోతేపై అధికారులకు చెప్పాలి, అవసరమైతే సరెండర్ చేయాలి తప్పిస్తే



ఇలా ఐడీలు రాకుండా అడ్డుకోవడం కరెక్ట్ కాదని వారు తెలిపారు. ఐడి ఇవ్వకూడదని పేరు కొట్టేయడమే కాకుండా తన శవం కూఆ బయటికి రాకముందే జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్‌కు అనేక ఇబ్బందులు ఉన్నాయని, మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడని వక్రీకరించి తప్పుడు రిపోర్టు రాసి తన తప్పును కప్పిపుచ్చుకోవడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించి, ఒక జూనియర్ అసిస్టెంట్ చావుకు కారణమైన ఎమ్మార్వోని వెంటనే సస్పెండ్ చేయాలని మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఆర్థికంగా వాళ్ళ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బుంగ చరణ్ రాజ్, చిత్తలూరి స్వామి, మాదాసు నర్సింహా, బాలస్వామి, మౌనిక, నర్సింహా, బందెల వీరస్వామి పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతలు ప్రధానం

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపాలిటీలో సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సభ్యులకు, క్రీడాకారులకు రైతు నోముల కృష్ణయ్య టీషర్ట్స్ బహుకరించి, సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు దాత కొమ్మగాని యాదగిరి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం యూత్ సభ్యులు, అనాజిపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 19న జరిగే కామ్రేడ్ దొడ్డా నర్సయ్య వర్ధంతి సభను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 17 ప్రభాతవార్త

ఈనెల 19న కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండలకేంద్రంలోగల వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌నందు నిర్వహించనున్న తెలంగాణ సాయుధపోరాట యోధుడు, సిపిఐ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ దొడ్డా నర్సయ్య 25వ వర్ధంతిసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కామ్రేడ్ దొడ్డా నర్సయ్య ఆనాటి నిజాం ప్రభుత్వానికి, వెట్టిచాకిరి, నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి పోరాడారన్నారు. రజాకారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఏర్పడిన జిల్లా దళానికి భీమిరెడ్డి నర్సిరెడ్డి కమాండర్‌గా, దొడ్డా నర్సయ్య అసిస్టెంట్ కమాండర్‌గా పని చేసి పోరాటం చేశారన్నారు. 1957లో జరిగిన ఎన్నికలలో హుజూర్‌నగర్ పాత తాలుకా నియోజకవర్గంనుండి పోటీ చేసి నర్సయ్య ఎమ్మెల్యేగా గెలుపొంది 5 సంవత్సరాలు ఈ ప్రాంత ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. 19న జరిగే దొడ్డా నర్సయ్య వర్ధంతిసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్‌తోపాటు పలువురు సిపిఐ నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హుజూర్‌నగర్ నియోజకవర్గంనుండి సిపిఐ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున కదలి వచ్చి వర్ధంతి సభలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, చిలుకూరు సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# పెంపుడు కుక్కలకు తప్పనిసరి టీకాలు వేయించాలి

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 17 ప్రభాతవార్త

పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధిసోకకుండా తప్పనిసరిగా రేబిస్ నివారణ టీకా వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. పశుసంరక్షణ పక్షోత్సవాలలో భాగంగా బుధవారం హుజూర్‌నగర్‌లోని పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధినిరోధక టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్క కాటువల్ల వ్యాపించే అతి భయంకరమైన ప్రాణాంతకమైన వ్యాధి రేబిస్ అన్నారు. ఈ వ్యాధి సోకిన కుక్క లాలా జలం ద్వారా రేబిస్ వైరస్ ఇతర ప్రాణుల శరీరంలోకి సోకి రేబిస్ వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. పెంపుడు కుక్కలకు వ్యాధి సోకకుండా ప్రభుత్వం ఉచితంగా రేబిస్ వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 64 పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రులు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 17 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో డిగ్రీచేసి మూడు సంవత్సరాలు పూర్తయిన అందరు పట్టభద్రులు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఎన్నికలకోసం ఓటును నమోదు చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ అన్నారు. బుధవారం ఆయన ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు చేసి దరఖాస్తు పత్రాలను తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా షేక్ మన్సూర్‌అలీ మాట్లాడుతూ నవంబర్ 1, 2020నాటికి డిగ్రీ పూర్తయిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవడానికి అర్హులని సూచించారు. నూతనంగా ఓటు నమోదు చేసుకునే పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదుకై ఫారం-18ను ఆన్‌లైన్‌లో కానీ, ఆఫ్‌లైన్‌లోకానీ పూరించి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో ఫిబ్రవరి 6వ తేదిలోపు అందజేసి ఓటుహక్కు పొందాలన్నారు. ఎమ్మెల్సీ ఓటు నమోదుపై రెవిన్యూ అధికారులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు విస్తృత ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించి ఓటర్ నమోదు బాధ్యత తీసుకొని అధికారులకు సహకరించాలన్నారు.



# లారీ డ్రైవర్ల ధర్నా

మఠంపల్లి జనవరి 17 ప్రభాతవార్త

ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని మఠంపల్లి లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మఠంపల్లి ప్రధాన రహదారిపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో ద్వారా డ్రైవర్లకు నష్టం జరిగే అవకాశం ఉందని, అట్టి జీవోను వెంటనే వెనక్కు తీసుకోవాలని వారుకోరారు. ఈ జీవో ద్వారా ఏదైనా అనుకోని విధంగా ప్రమాదం జరిగితే 10సంవత్సరాలు జైలుశిక్ష, మరియు 7లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని ఆ జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాణోతు నాగులు, కంటు ఎల్లయ్య, బొడ్డుపల్లి సైదులు, వీరబాబు, డ్రైవర్లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద వర్గాలకు మేలు

మిర్యాలగూడ రూరల్, జనవరి 17 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు ఇరుగు సతీష్ అన్నారు.బుధవారం ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న కాంగ్రెస్ యువనేత బల్మూరి వెంకట్‌ను హైదరాబాద్‌లో తన నాయకులతో కలిశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో సరైన నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో అర్హులందరికి సంక్షేమ పథకాలు వర్తింపచేసా మన్నారు. అయన వెంట స్థానిక నేతలున్నారు.



## హుజూర్ నగర్ వార్త



# తెలుగు అతిథి అధ్యాపక పోస్ట్‌కు దరఖాస్తుల స్వీకరణ

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 17 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మల్లిరెడ్డి భీమార్జున్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సబ్జెక్ట్ పిజిలో జనరల్, ఓబిసి అభ్యర్థులకు 55 శాతం, ఎస్సీ, ఎస్టీవారికి 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా స్లెట్, నెట్, పిహెచ్‌డి కలిగిన అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యత, వెయిటేజీ ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 18నుండి 20వ తారీఖువరకు తమ దరఖాస్తులను స్వయంగా కళాశాలలో సమర్పించాలని తెలిపారు.

# రేబీస్ వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలి

## - జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి శ్రీనివాసరావు

నేరేడుచర్లటౌన్ జనవరి 17 ప్రభాతవార్త

పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధిసోకకుండా తప్పనిసరిగా రేబిస్ నివారణ టీకా వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. పశుసంరక్షణ పక్షోత్సవాలలో భాగంగా బుధవారం నేరేడుచర్ల పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి భయంకరమైన ప్రాణాంతకమైన వ్యాధి రేబిస్ అన్నారు. ఈ వ్యాధి సోకిన కుక్క లాలాజలం ద్వారా రేబిస్ వైరస్ ఇతర ప్రాణుల శరీరంలోకి సోకి వైరస్‌వ్యాప్తి చెందుతుందన్నారు. రేబిస్ సోకిన కుక్క, ఇతర జంతువులు నాలుకను బయటకు చాపి చొంగకారుస్తూ తిరుగుతూ కనిపిస్తాయన్నారు. అలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. యజమాని వాటిని గుర్తించకపోవడం వలన కనిపించిన ప్రతి ఒక్కరినీ కరుస్తూ తిరుగుతుందన్నారు. అలాంటి వ్యాధి సోకకుండా ప్రభుత్వం ఉచితంగా పెంపుడు కుక్కలకు వేస్తున్న ఉచితంగా రేబీస్ వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పెంపుడు కుక్కలకు టీకా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి శంకర్‌రావు, వెటర్నరీ అసిస్టెంట్ రమ్య, సిబ్బంది ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు జనవరి 17 ప్రభాతవార్త

స్థానిక శ్రీగణపతిస్వామి ఆలయంలో, స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గణపతిస్వామివారికి ప్రీతిపాత్రమైన బుధవారం సందర్భంగా గణపతి సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు వీడ్కోలు సన్మానం

మాడ్గులపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు చివరి సర్వసభ్య సమావేశం కావడంతో ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ మోసిన్ ఆలీ, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు



## గ్రామాల అభివృద్ధే ప్రధాని మోదీ లక్ష్యం

కట్టంగూర్, జనవరి 17,ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధే ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యమని భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి,బిజెపి యాదాద్రి జిల్లా అధ్యక్షులు పి.వి.శ్యాంసుందర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని చెర్వుఅన్నారంలో నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా శ్యాంసుందర్ గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పేద ప్రజల గురించి లబ్ధి పొందే ప్రభుత్వ పథకాలు ఉజ్వల గ్యాస్, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మ యోజన, పిఎం కిసాన్‌నిధి,ముద్రలోన్స్ లాంటి మరెన్నో పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 చేతివృత్తుల వారు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రం నుంచి ప్రజలు లబ్ధి పొందే అన్ని పథకాలను ప్రతి ఇంటి ఇంటికి చేరేలా పిఆర్ ఫౌండేషన్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈసందర్భంగా పి.ఆర్.ఫౌండేషన్ అధినేత శ్యాం సుందర్‌రావు సహకారంతో 20 లీటర్ల ఉచిత వాటర్ క్యాన్ల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నకిరేకంటి మొగులయ్య, మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకన్నగౌడ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్, బిజెపి నాయకులు మండల వెంకన్న, ఏలూరి శ్యామ్, మైల నర్సింహా,మాడూరి ప్రభాకర్, కొరివి శంకర్, పబ్బు. వెంకన్న,గున్నాల నాగరాజు,ముడుసు బిక్షపతి, కోమటి భాస్కర్,ఎస్‌బిఐ ఐటిపాముల బ్యాంకు మేనేజర్, కట్టంగూర్ మండల అధికారులు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్,గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## చెర్వుఅన్నారంలో అక్షింతల పంపిణీ

కట్టంగూర్, జనవరి 17,ప్రభాతవార్త



శ్రీరామ జన్మభూమి అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో కట్టంగూర్ మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవస్థానంకు వచ్చిన శ్రీ రామచంద్రస్వామి పవిత్ర అక్షింతలు దేవుని ఫోటో కరపత్రం వితరణ కార్యక్రమం ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి ప్రారంభించి గ్రామంలో ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు వితరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు గున్నాల నాగరాజు, చిలుముల సైదులు,ఎడ్ల రాములు,పొడిచేటి రాంబాబు, దేందే సైదులు,చెవుగోని రవి, తేలు ప్రశాంత్, కక్కిరేణి నరేష్, నంద్యాల నవీన్‌రెడ్డి, దేందే శేఖర్, శ్రీకాంత్, నంద్యాల రవీందర్‌రెడ్డి, శంకర్‌చారి, జెల్ల అరుణ్,జెంజిరాల సాయి, కడకంచి ఆంజనేయులు, సట్టు శివ సాయి, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా బల్మూరి వెంకట్ ఎంపికపై హర్షం

డిండి, జనవరి 17,ప్రభాతవార్త



ఎన్‌యస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్‌కి ఎమ్మెల్యే కోటాలో శాసనమండలికి కాంగ్రెస్‌పార్టీ నుంచి అభ్యర్థిగా ఇవ్వడంపై ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లుగా తెలంగాణ విద్యార్థులకు, నిరుద్యోగులకు ప్రతిఅంశంలో తోడుగా వుంటూ, పలు సార్లు జైలుకు వెళ్లి పార్టీ బలోపేతం కోసం నిరంతరం పోరాటం చేసిన బల్మూర్ వెంకట్‌కి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఎమ్మెల్సీగా కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరితహారం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల ప్రత్యేక శిక్షణా శిబిరం భాగంగా 6వ రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల భూదాన్ పోచంపల్లి ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో చేపట్టారు. గ్రామ సర్పంచ్ దొడ్డి అలివేలు కమలనాగర్, ఇంద్రియాల గ్రామాలలో మొక్కలు నాటారు. సర్పంచ్ ప్రతి ఒక్కరు ఇంటి వద్దు మొక్కలు నాటి గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు దుర్గం సాయివర్ధన్, వి.జ్యోతి, కళాశాల అధ్యాపకులు, గ్రామ యువకులు మోగిలిపక మహేష్, రెవెల్లి శివకుమార్, నక్క ఆరవింద్, అరుణ్, మధు, యాట శివ, చరణ్, అక్షయ్, కన్ని, నవ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బోరెడ్డి సరోజిని మృతదేహానికి నివాళులర్పించిన పలువురు నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడి పిఎ బోరెడ్డి సంతోష్‌రెడ్డి తల్లి బోరెడ్డి సరోజిని బుధవారం మరణించడంతో ఆమె మృతదేహానికి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, తుర్కపల్లి మండల కేంద్ర సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, బొమ్మలరామారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోలగోని వెంకటేష్ గౌడ్, భువనగిరి ఈనాడు జిల్లా బ్యూరో గోనె శ్రీనివాస్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ఆయుష్ అనుభవ వైద్యుల సంం మండల అధ్యక్షుడు పెండెం రవి, జర్నలిస్టులు దుగ్యాల రవికుమార్, జివిలికపల్లి ఆంజనేయులు, ఆదిమూలం శ్రీనివాస్, ఆదిమూలం సురేష్, నాయకులు పడాల శ్రీకాంతన, పడాల లక్ష్మీకాంత్, బోరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగేష్ కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటిసి బలరామ్

కట్టంగూర్, జనవరి 17,ప్రభాతవార్త



ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ మండలపార్టీ నాయకులు పోతరాజు నగేష్‌ను బుధవారం కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ పరామర్శించారు. ఈమేరకు జడ్పీటిసి బలరామ్ నగేష్ స్వగ్రామమైన పరడలోని ఆయన ఇంటివద్ద పరామర్శించి యోగక్షేమాలను తెలుసుకొని రూ.ఐదువేల నగదును ఆర్థికసహాయంగా అందజేశారు. ఈసందర్భంగా జడ్పీటిసి వెంట మాజీ ఎంపిటిసి మంగదుడ్ల వెంకన్న, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు జీడిపెల్లి ఉపేందర్‌రెడ్డి,బద్దం రాములు,అంతటి శ్రీను,రెడ్డిపల్లి మనోహర్, యర్కల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.




## యల్లాపురంలో ఖబరస్తాన్ పనులు ప్రారంభించిన ఎంపిపి గోపాల్

నేరేడుచర్లటౌన్ జనవరి 17 ప్రభాతవార్త



పాలకవీడు మండలంలోని యల్లాపురం గ్రామంలో బుధవారం ఖబరస్తాన్ నిర్మాణ పనులను ఎంపిపి భూక్య గోపాల్ ప్రారంభించారు. మంత్రి ఉత్తమ్ నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా పనిచేస్తున్నప్పుడు ఖబరస్తాన్ నిర్మాణం కోసం రూ.8లక్షలు మంజూరు చేయగా నేడు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి గోపాల్, జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌లు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కొరకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. యల్లాపురం ముస్లింసోదరులు ఖబ రస్తాన్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు మంజూరు చేశారని, ఎలక్షన్ కోడ్ కారణంగాపనులు ప్రా రంభించేందుకు కొంత ఆలస్యం జరిగినప్పటికీ త్వరగా నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. పాలకీడు మండల అభివృద్ధికి ఎప్పుడు నిధులు కోరినా తక్షణమే విడుదలచేస్తున్న మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్‌రెడ్డి, గ్రామసర్పంచ్ తీగల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్, నేరేడుచర్ల మండల బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తీగల శేషిరెడ్డి, సతీష్, అజీజ్, చాంద్‌పాషా,బుడేమియా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వరికుప్పల మల్లమ్మ మరణించడంతో వారి కుటుంబానికి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కోనాపురం ఉపసర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డి సహకారంతో 50 కిలోల బియ్యాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లెపు రమేష్, నాయకులు గుర్రాల కనకరాజు, బరిగే నవీన్, నర్సింలు, దండ్ల శ్రీనివాస, డొంకెన బాబు, రెడ్డవైన రవి, వీరయ్య, బాల్నర్సయ్య, భాను, రాజలింగం, ప్రణయ్ రాజ్, ప్రవీణ్, సాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య

**-యావత్ తెలంగాణ ప్రజల మీద దాడిగా పరిగణించిన మాజీ ప్రభుత్వ చీఫ్**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం నుండి ఏకశిల పార్కులోని ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లి, ఏకశిల పార్కులో గల జయశంకర్ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జిలు ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లి, ఏకశిల పార్కులో గల జయశంకర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రొఫేసర్ జయశంకర్ తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారులను ఏకం చేసి తెలంగాణ సాధనలో స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా మేధావులను, విద్యార్థులను, విద్యావంతులను, అందర్నీ కూడా ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని పదుల నుంచి పది లక్షల మంది వరకు గల సభలను సమావేశాలను, నిర్వహించి అందర్నీ చైతన్యపరిచి, తెలంగాణ జాతిపితగా ఉన్నటువంటి ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహాన్ని కొంత మంది దుండగులు హైదరాబాద్‌లోని ఆల్విన్ కాలనీలో ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. తెలంగాణ వ్యతిరేకులు ధ్వంసం చేస్తుంటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. స్వయంగా పోలీస్ అధికారులు అక్కడ ఉన్నా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, విగ్రహం ద్వంసం చేస్తుంటే కనీసం వారిని ఆపలేకపోయారన్నారు. ఈ విధంగా చేసినటువంటి దుశ్చర్యను పరిగణలోకి తీసుకొని పెద్ద ఎత్తున తెలంగాణ వాధులు, ఉద్యమకారులు, బిఆర్ఎస్ శ్రేణులు నిరసన



తెలుపుతున్నామన్నారు. హనుమకొండ ఏకశిల పార్కులోని ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహం దగ్గర జేబులకు నల్ల బ్యాడ్జీలు ధరించి నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. వెంటనే దోషులను శిక్షించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్లు సుందర్‌రాజ్‌యాదవ్, మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సందేశాత్మక చిత్రాలు సమాజానికి దోహదం చేస్తాయి

**ప్రభాతవార్త- సుబేదారి:**

అమ్మ ఆక్రోశం షార్ట్ ఫిలింను ప్రారంభించిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ పెడదారి పడుతున్న యువతకు కనువిప్పు కల్గించే విధంగా రూపొందించిన అమ్మ ఆక్రోశం షార్ట్ ఫిలిం షూటింగ్ మొదటి బుదవారం హన్మకొండ నగరంలో ప్రారంభమైంది. హన్మకొండలోని ఆదర్శలా కాలేజ్ కోర్టు సీన్ చిత్రీకరించారు. అంతకు ముందు తెలంగాణ శాసన మండలి డిప్యూటి చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ కెమెరా స్విచ్ ఆన్ చేసి లాంఛనగా ప్రారంభించారు. అనంతరం అయూనిట్ కళాకారులు ఆయా పాత్రలలో లీనమై నటించారు. ఈ షార్ట్ ఫిలింనకు తెలంగాణ ఆన్‌లైన్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ (తొమ్మాజా) రాష్ట్ర అధ్యక్షులు అయిలు రమేష్, డైరెక్షన్ చేయగా జడ్జి పాత్రలో ఐజేయూ



కార్యవర్గ సభ్యులు దాసరి కృష్ణారెడ్డి, టైపిస్టు పాత్రలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ ఫార్మర్ మెంబర్, డింబాయ్ టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత నటించారు. కెమెరా మెన్‌గా కిషోర్ వ్యవహరించారు. పాత్రలు పాత్రదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆద్యాతంతం సాగిన షూటింగ్‌లో ఆసక్తికర సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా శాసన మండలి డిప్యూటి చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్‌ముదిరాజ్ మాట్లాడుతూ సందేశాత్మక చిత్రాలు సమాజానికి దోహదపడతాయని అన్నారు. ఎదిగిన కొడుకులు, కూతుర్లు ప్రేమ పేరుతో వంచనకు గురై వివాహాలు చేసుకొని తల్లిదండ్రులకు కడుపుకోత విధిస్తున్నా తరుణంలో ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఒక తల్లి కోర్టు మెట్లు ఎక్కడంతో ఈ అంశంలో కోర్టు ఇచ్చిన తీర్పు సభ్యసమాజానికి కనువిప్పు కలిగించే విధంగా ఉందని బండా ప్రకాష్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. పిల్లలు తల్లితండ్రుల ఆశలను ఆడియాశలు చేయకుండా చక్కగా ఉన్నత చదువులను అభ్యశించి ప్రయోజకులగా ఎదిన తర్వాత వివాహాల వైపు ఆలోచించాలని బండా ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. చట్టాలను ఆసరా చేసుకొని మేజర్లమైనయని యువత తప్పుడు నిర్ణయాలు తీసుకోరాదని, భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని యువత ముందుకు సాగాలని బండా ప్రకాష్ ముదిరాజ్ సూచించారు.

## ప్రధానమంత్రి ర్ట్రాషీయ బాల పురస్కారానికి ఎంపికైన పెండ్యాల లక్ష్మిప్రియ




**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ధైర్యసాహసాలు, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్,టెక్నాలజీ, పర్యావరణం, కళలు, సంస్కృతి తదితర అంశాలలో ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు 2024 సంవత్సరానికి గాను ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కారాలను ప్రతి ఏటా భారత ప్రభుత్వం ప్రధానం చేస్తుందని, కాగా కూచిపూడి నృత్యంలో తన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో నిరూపించుకున్న నగరానికి చెందిన పెండ్యాల లక్ష్మిప్రియ దరఖాస్తును పరిశీలించిన బృందం తనను ఎంపికచేసినట్లు సమాచారం. తన వ్యక్తి గత మెయిల్‌కు సమాచారం అందించారు. 22 జనవరి 2024 రోజున న్యూడిల్లీలో జరిగే పురస్కారాల సభలో భారత రాష్ట్ర పతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందజేయనున్నట్లు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ వారు తెలియజేశారు. కాగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ ఈ సందర్భంగా పురస్కార గ్రహీతను అభినందించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**నడికూడ, జనవరి 17, ప్రభాతవార్త**

నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి బుదవారం పర్యటించారు. ఇటీవల మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను, అనారోగ్యంతో బాదపడుతున్న వారిని పరామర్శించారు. మండలంలోని ధర్మారం గ్రామంలో నక్కలక్ష్మి నడికూడ గ్రామంలో గోళ్లెపల్లి రాజమ్మ, రాయపర్తి మండలంలోని నారగాని శంకరయ్య, నార్లాపూర్ గ్రామంలో బోగి రాజమ్మ, ఓరుగంటి భాగ్యలక్ష్మి కుటుంబాలను పరామర్శించారు. కాగా రాయపర్తి గ్రామంలో గుండె సంబంధిత వ్యాధితో తీవ్రంగా బాదపడుతున్న బండి శంకరయ్యను పరామర్శించి మెరుగైన వైద్యం అందేలా తాను సహకరిస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహాల్‌రావు, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటుకూరి దేవేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మ చంద్రమౌళి, మాజీ జడ్పిటిసి పాడి కల్పనదేవి, ప్రతాప్‌రెడ్డి, రాయపర్తి ఎంపిటిసి పర్నెం శ్రీలత మల్లారెడ్డి, చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గీత కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్

**ప్రభాతవార్త- సుబేదారి:**



హనుమకొండ జిల్లా ఎలక్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన గునిగంటి తిరుపతిగౌడ్ వృత్తిలో భాగంగా తాటి చెట్టుపై నుంచి పడి మృతిచెందారు. ఈ రోజు వారి స్వగృహం నందు మృతుని చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, అనంతరం మృతుని కుటుంబ సభ్యులను, పిల్లలను ఓదర్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఎక్స్‌గ్రేషియా గీతా కార్మికుడి కుటుంబానికి ఇప్పిస్తామని అన్నారు. ఈ కారనక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్‌గౌడ్, హనుమకొండ జిల్లా అద్యక్షులు నకరకంటి మోహన్‌గౌడ్, గ్రామ సర్పంచ్ పుట్ట ప్రతాప్‌గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు గునిగంటి రమేష్‌గౌడ్, హనుమకొండ జిల్లా ఔడ సంఘం ఉపాధ్యక్షులు మండ రవిగౌడ్, గోడిశాల వినయ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ గౌడ సంఘం కమలాపురం మండల అధ్యక్షులు అర్వేపల్లి, సమ్రాజ్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మేదరి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పరకాల, జనవరి 17, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర మేదర సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆవిష్కరించారు. బుదవారం హన్మకొండలోని ఆయన నివాసంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మేదర్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరగా మేదరుల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫేసర్ వెంకటనారాయణ, ఏఐసిసి కోఆర్డినేటర్ ఉల్లెంగుల యాదగిరి, మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వలపిరెడ్డి, సుధీర్‌కుమార్, ప్రచార కార్యదర్శి ముస్నా విజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కోరుట్ల రమేష్, చిలువేరు సురేందర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపగిరి వెంకటరమణమూర్తి, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు మస్నకుమార్, హన్మకొండ పట్టణ కోశాధికారి రమేష్, నాయకులు తుమ్మల యాకయ్య, కోమల్‌రెడ్డి, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న చల్లా జ్యోతి

**పరకాల, జనవరి 17, ప్రభాతవార్త**



దామెర మండలం ఊరుగొండ గ్రామంలో కొలువైన శ్రీలక్ష్మినంసింహస్వామిని బుదవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు లక్ష్మినరసింహస్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణి

నాంపల్లి,17జనవరి,ప్రభాతవార్త:

నాంపల్లి మండల కేంద్రంలో బుధవారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతను ఇంటింటికి పంపిణి చేశారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలోని అన్ని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ హనుమాన్ విగ్రహంతో డిజె భక్తి పాటలతో ,మంగళవాయిద్యాలతో గ్రామంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం శ్రీరామ మందిర అక్షింతలను, రామమందిర ఫోటో, కరపత్రాలను ఇంటింటికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుంభం కృష్ణారెడ్డి,కర్నాటి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులుపూల వెంకటయ్య, పానగంటివెంకన్నగౌడ్, కత్తి రవీందర్‌రెడ్డి, బిజెపి నాయకులు చిరుమామిళ్ల గిరిబాబు, సింగారపు గిరి ముదిరాజ్, కర్నాటి సాంబశివ,మానుక వెంకట్‌రెడ్డి, కామిశెట్టి శ్రీనివాస్, శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ మండల ప్రముఖ్ కర్నాటి శ్రీహరి,హనుమాన్ శక్తి జాగరణ జిల్లా కార్యదర్శి పానగంటి మహేష్ గౌడ్, కార్యవర్గ నిర్వాహకులు పున్న కోటేశ్వర్, కోరె మురళి, కర్నాటి గోవర్ధన్, నక్క భువనేశ్వర్, తిరుమణి శేఖర్, ఆలంపల్లి సందీప్, మోర సాయి, వీరమల్ల



సాయి,కామిశెట్టి రాజు, దొమ్మాటి లింగస్వామి, తిరుమణి సురేష్, పానగంటి శంకర్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్స్ కామిశెట్టి పాండుడ, కర్నాటివ మహాత్మా, పంగా కొండయ్య,పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కామనబోయిన గిరి, హనుమాన్ మాలదారులు, శ్రీరామ భక్తులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కారు బైక్ ఢీ

...ఒకరు మృతి, నలుగురికి గాయాలు

నూతనకల్,17జనవరి,ప్రభాతవార్త:



కారు బైక్ ఢీకొని ఒకరు మృతి చెంది, నలుగురికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామ శివారులోని హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో మంగళవారం రాత్రి 11:20గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది.ఎస్ఐ సిహెచ్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కారు తొర్రూరు నుండి సూర్యాపేటకు వస్తుండగా, పల్సర్ బైక్ పెట్రోల్ బంకు వద్ద ఎదురెదురుగా ఢీ కొన్నాయి.దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న దంతాలపల్లికి చెందిన తూర్పాటి గణేష్(23) ప్రమాదస్థలంలో చనిపోగా, బైక్‌పై ప్రయాణిస్తున్న మరో ముగ్గురు పెండెం శ్రీను, దానబోయిన సమ్మయ్య,రోహిత్, కారు డ్రైవర్ చిన్నపాక చందుకి గాయాలు అయినట్లు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు

తిపురారం,17జనవరి,ప్రభాతవార్త:



రైతుల పండుగగా చెప్పుకునే మూడు రోజుల ముచ్చటగొలిపే సరదాల సంక్రాంతి(మకర సంక్రాంతి) వేడుకులను మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో సంప్రదాయబద్ధంగా , ఘనంగా నిర్వహించుకున్నారు. భోగి పండుగతో ప్రారంభమైన వేడుకలు కొనసాగింపుగా జరుపుకునే ఈ పండుగ సందర్భంగా తెలుగు లోగిళ్ల రంగురంగుల రంగవల్లులతో ఆకర్షణీయంగా ,సుందరరంగా తీర్చిదిద్దారు. వేకువజాముననే తలంటుస్నానమాచరించి, నూతన దుస్తులు ధరించి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాకిళ్లలో గొబ్బెమ్మలను పెట్టి పసందైన పిండివంట, మిఠాయి వంటకాలతో బంధుమిత్రుల రాకతో పండుగ అసాంతం ఆహ్లాదంగా జరుపుకున్నారు. పంతంగి వేడుకలతో పాటు పలు గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాశెట్టి వెంకటేశ్వర్లు,పుణ్యవతి దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీలలో చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని వేసిన పలు సందేశాత్మక, ఆకర్షణీయమైన ముగ్గులు పలువురిని అలరించాయి. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మట్టయ్య-రాణి, మాశెట్టి సత్యనారాయణ-శశికళ, కొండూరు శ్రీనివాస్-లక్ష్మి,యాదా నరసింహారావు-కీర్తి,కొండూరు నరేష్-శ్వేత,యాద కిరణ్-మణిదీపిక, మాశెట్టి రవికాంత్-అనూష, మంచుకొండ సైదయ్య-సునీత దంపతులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబానికి జాంభవ మహాసేన ఆర్థికసాయం

రామన్నపేట, జనవరి17 ప్రభాతవార్త



మండలంలోని నీర్నెంల గ్రామానికి చెందిన ముత్యాల నర్సమ్మ ఇటీవల అకాల మరణం చెందింది. బుదవారం గ్రామంలోని జాంభవ మహాసేన ఆద్వర్యంలో బాదిత కుటుంబానికి 12,800 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సంఘం భాద్యులు నోముల యాదగిరి, నోముల మల్లేష్‌లు మాట్లాడుతూ బాదిత కుటుంబానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని, వారిని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల భిక్షపతి, నోముల రాజశేఖర్, నోముల శ్రీరాములు, నోముల స్వామి, నోముల పర్వతాలు, నోముల నరసింహ, నోముల సుదర్శన్, ముత్యాల దానయ్య, ముత్యాల శివ, నోముల విష్ణు, చిప్పలపల్లి రాములు, చిప్పలపల్లి ముత్తయ్య, ముత్యాల ఉపెందర్, ముత్యాల మహేష్ పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

..తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్

నూతనకల్,17జనవరి,ప్రభాతవార్త:

క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెపొందించడానికి దోహదపడతాయని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్‌రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పెరియార్ క్రికెట్ ఆధ్వర్యంలో 12 రోజులుగా నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడోత్సవాలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి సూర్యాపేట 10వేలు, ద్వితీయ చిల్పకుంట్ల 15వేలు, తృతీయ బహుమతి నూతనకల్ 10వేల , రూపాయల గెలుచుకోగా, నగదుతో పాటు సీల్డ్‌ను విజేతలకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలలో గెలుపు ఓటమిలు సహజమని, నేటి ఓటమితో



ఇంకా ఆటను మెరుగుపరుచుకోవాలని,జరిగిన తప్పులను సవరించుకుని మరోసారి గెలుపుకోసం తీవ్ర ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలు బానాల సుదర్శన్‌రెడ్డి, పంతం లింగయ్య, పిడమర్తి రమేష్, బిక్కి బుచ్చయ్య,సిఐ అంజనపల్లి నాగమల్లు, ఆరాధ్య ఫౌండేషన్ నియోజకవర్గ నాయకులు గగుతలోతు జైపాల్, క్రీడాకారులు సుధాకర్, విద్యాసాగర్, రమేష్, పర్ష ,సునీల్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

రామన్నపేట, జనవరి17 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాద్యాయులందరూ కృషి చేయాలని యాదాద్రి-భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరెడ్డి సూచించారు. బుదవారం ఎస్సీ, ఎస్టీ ఉపాద్యాయ సంఘం జిల్లా అద్యక్షులు బోయ రాములు ఆద్వర్యంలో నారాయణరెడ్డి ఉపాద్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తాను నిరంతరం ఉపాద్యాయులకు అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అద్యక్షులు కొంపల్లి భిక్షపతి, బొల్లెద్దు కరుణాకర్, పాల్వాయి వెంకటయ్య, జె.కృష్ణ, బొడ్డు హుస్సేన్, దున్న నగేష్, బట్టు రామచంద్రయ్య, మేడి రామకృష్ణ, లీలావతి, సంజీవ్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ టవర్ ఆపాలని తహసీల్దార్, ఎంపిడిఓకు వినతిపత్రం

శాలిగౌరారం 17 ప్రభాతవార్త



శాలిగౌరారం మండలం ఉట్కూరు గ్రామంలో సెల్ ఫోన్ టవర్ నిర్మాణం చేయవద్దని తహసీల్దార్, ఎంపిడిఓకు ఉట్కూరు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామసభలో నిర్ణయం చేయకుండా వారు నిర్మాణం చేపట్టారు. దీని రేడియేషన్‌తో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వెంటనే నిర్మాణ పనులు ఆపి కంపెనీకి నోటీసులు జారీ చేయాలని తెలిపారు.

# పిఏసిఎస్ చైర్మన్‌గా నాగం జయసుధ బాధ్యతల స్వీకరణ

నూతనకల్,17జనవరి,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పిఏసిఎస్ నూతన చైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించినట్లు సీఈవో సంపెట వెంకన్న తెలిపారు. గత చైర్మన్ సస్పెండ్ కావడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు బాధ్యలతను అప్పజెప్పడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ తన విధి నిర్వహణ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ సొసైటీ అభివృద్ధికోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు,సిబ్బంది, పాల్గొన్నారు.

